# శాస్త్రం - మతం

రావిపూడి వెంకటాద్రి

SCIENCE HUMANISM

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.
12244

149.7
VEN

హేతువాది వ్యాసవాణి

T
149.7
VEN

# హేతువాది వ్యాసవాణి

మతాలన్నీ శాస్త్రజ్ఞానాన్ని నిరోధించడానికి కొత్త మార్గాలు

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

చార్వాకుల కథలు
దయ్యాల కథలు
మత భస్మాసురులు
మహమ్మదు భార్యలు

# శాస్త్రం - మతం

## చరిత్రలో వాటి చుట్టరికం

The objections to religion are of two sorts – intellectual and moral. The intellectual is that there is no reason to suppose any religion true; the moral objection is that religious precepts date from a time when men were more cruel than they are, and therefore tend to perpetuate inhumanities which the moral conscience of the age would otherwise outgrow ...... It is possible that mankind is on the threshold of a golden age; but, if so, it will be necessary first to slay the dragon that guards the door, and this dragon is religion. — **Berterand Russel**

మార్క్సు భౌతికవాద తాత్త్విక పునాదుల మీదనుంచి శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతమనే దాన్ని ప్రతిపాదించాడు. దాన్నే కమ్యూనిజంగా వ్యవహరించడం ఆనవాయితీ అయిపోయింది. రష్యన్ అక్టోబరు విప్లవం యెంతోమందిని ఆకర్షించింది. అప్పుడు కమ్యూనిస్టులయినవారిలో చాలామంది ఒకటి రెండు దశాబ్దాల్లోనే కమ్యూనిజానికి దూరమయ్యారు. అంతటితో ఆగక భౌతిక వాదానికీ దూరమయ్యారు. వారంతా కమ్యూనిజాన్నీ, భౌతికవాదాన్నీ ఒకేగాట కట్టి వేశారేమోననిపిస్తుంది. అందుచేతనే ఎం.ఎన్. రాయ్ వంటి యే కొద్దిమందో తప్ప, మాజీకమ్యూనిస్టులంతా నేరుగా మత వాద వూబిలో దిగబడి పో

రస్సెల్ కూడా: కమ్యూనిజ

వారంతా దానిపట్ల సైరా

క్రైస్తవ సన్యాసులుగా మ

ఈకొన.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N12244

ఆర్థర్ కోస్లర్ ఒకప్పుడు కమ్యూనిస్టు. అక్ట్ పరు కమ్యూనిస్టు. భౌతికవాది. అనంతరం యోగి. ఆధ్యాత్మిక మత వాది. రెండుదశలూ రెండు విరుద్ధ ధృవాలు. వాటి రెంటి మధ్య యెంత దూరమున్నా, ఒకేవ్యక్తిలో అవి రెండూ పరాకాష్ఠదశకు చేరు కొన్నై. అంటే నిజానికి రెంటికీ పునాదుల అవగాహన లేకుండా కమ్యూనిస్టుశిఖరమెక్కిన కోస్లర్ మతవాద వూబిలో పడిపోవడం అస్వాభావికం కాదు. అతను మొదట కమ్యూనిస్టు కావడమే అస్వాభావికం, అదంటే యేమిటో తెలుసుకోకుండానే అయ్యాడు. కమ్యూనిజంభౌతికవాదం అనుకున్నవాళ్ళు కమ్యూనిజానికి దూరం కావడమంటే, మతానికి దగ్గరకావడం గా అర్థం చేసుకున్నారు. కోస్లర్ ఆ బడిలోనివాడే కావడంవల్ల సైన్సు హేతువాదానికీ, భౌతిక వాదానికీ వ్యతిరేకమనీ - అది ఆధ్యాత్మిక మతవాదాన్ని సమర్థిస్తుందనీ ప్రచారం పెట్టాడు. ఫ్రిట్జ్‌ఆఫ్‌కాప్రా లాంటి వాళ్లు సైన్సును వక్రీకరించి మతంగా ప్రచారం చేస్తుంటే, కోస్లర్ లాంటి వాళ్లు సైన్సు చరిత్రను వక్రీకరించి భ్రష్టం చేస్తున్నారు.

ఒకప్పుడు విజ్ఞాన మంటే మతమని అర్థం. శాస్త్రమంటే మత గ్రంథమని అర్థం. ఈనాడా అర్థాలు మారిపోయినై. ఈనాడు విజ్ఞానమంటే శాస్త్రజ్ఞానమనీ, శాస్త్రజ్ఞానమంటే ప్రకృతినీ, వాస్తవిక తనూ గురించిన క్రమబద్ధ జ్ఞానమనీ అర్థం. ఆధునిక శాస్త్ర జ్ఞానాన్ని అంగీకరించనిదంతా అజ్ఞాన మవుతుంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రం పుట్టుక నుంచీ ప్రతిదశలోనూ మతం దాన్ని తీవ్రంగా యెదుర్కొంటూ వచ్చింది. ఓడిపోతూ వచ్చింది. మతం యెంత పాశవికత ప్రదర్శించినా శాస్త్రజ్ఞానంముందు అది నిలబడలేక పోయింది. అందువల్ల మతస్థుల్లో ఆధునికులిప్పుడు లోజాలువ

T1
149.7
VEN



పడ్డారు. మతం సైన్సుకు – అంటే ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి వ్యతిరేకం కాదనే వాదాన్ని లేవదీశారు ఆ వాదాన్ని తెగమేసిన మన పండితులు శాస్త్రజ్ఞులు కనుక్కున్న ప్రతి అంశానికీ సమాంతరం (Parallel) కోసం సంస్కృతం దస్త్రాలు వెదకుతున్నారు. సైన్సుకు సరిపోయే అర్థాలు తీయడం కోసం సంస్కృతం చదువుకొమ్మంటున్నారు. ఆ ఉన్మాదస్థాయిలో మతమూ జీర్ణంకాదు. శాస్త్రీయదృక్పథమూ అలవడదు. అందుచేతనే, ఏదిక్కూ తెలియని వారు ఇతరులకు దిక్సూచి చూపెడుతున్నారు. అయస్కాంతం లేని యినప సూదులకు దిక్కులేమి తెలుస్తాయి? అందుకే ఆ బాపతు వారంతా శాస్త్రానికీ, మతానికీ పొత్తు కలపాలనుకుంటున్నారు. సైన్సుకూ, మతానికీ అర్థాలు తెలిసినవాళ్లు వాటి రెంటినీ కలిపి కాపురం చేయించాలని ఆశించరు. కానీ, వైజ్ఞానిక యుద్ధంలో వోడిపోయిన మతస్థులు శాస్త్రంతో దొంగచాటు యుద్ధం ప్రారంభించారు. అందుకోసం ప్రథమంగా మతానికి శాస్త్రంతో సమాన ప్రతిపత్తి కల్పించాలని దుష్టప్రయత్నాలు ప్రారంభించారు. మతం మొదటినుంచీ శాస్త్రాన్ని పోషిస్తూనే వస్తున్నదని కొత్త చరిత్రలు రాస్తున్నారు.

ఎక్కడి మతం, ఎక్కడి సైన్సు! వ్యవస్థీకృతమయిన అపరిణత జ్ఞానాన్ని మతం అంటాం. అది తుదిమాట. ప్రకృతిని గురించిన క్రమబద్ధ జ్ఞానాన్ని సైన్సు అంటాం. మరో మాట కెప్పుడూ ఇందులో చోటుంటుంది. వీటి రెంటికీ సమన్వయ మెక్కడ? ఐనా "మతం సైన్సుకు నిజంగా విరోధి, విష ప్రాయమూకాద" ని రుజువు చేయడానికి "జ్యేష్ఠ" అనేవారు 1981 జూన్ 14 "ఆంధ్రజ్యోతి" దినపత్రిక ఆదివారం అనుబంధంలో

"సైన్సుకు, నాస్తికత్వానికి సంబంధం లేదు" అనే వ్యాసం ఒకటి వ్రాశారు. దానిమీద రెండు నెలలుగా సాగిన "వాద వేదిక" లో పాల్గొంటూ 1981 జులై 19న "సైన్సుకి నాస్తికత్వం చోదకశక్తి కాదు" అని మరొక వ్యాసం వ్రాశారు. అంతా కలిపి మూడు పేజీలు లేని ఆ రెండు వ్యాసాల్లో యెన్ని అచారిత్రక - అసత్యాంశా లున్నవో చూడండి :

- పైథాగొరస్ నుంచి టాలెమీ వరకు కొన్ని శతాబ్దాలుగా జరిగిన సైన్సు పురోగమనానికి ఒక్క నాస్తికుడు కూడా సాయం చేయలేదు.
- గ్రీకు నాగరికత శిథిలమాయ్యాక యూరపులో గడచిన అంధయుగాలలో మతాధికారులే సైన్సులో కృషి చేశారు. వారిలో మణిపూస వంటివాడు కోపర్నికస్.
- అంత దాకా క్రైస్తవమతం ప్లేటో, అరిస్టాటిల్, టాలెమీల సిద్ధాంతాలను స్వీకరించినదైనా, కోపర్నికస్ కనుగొన్న సూత్రాలను ఖండించలేదు. అతడిని హింసించనూ లేదు.
- కెప్లర్ కేవలం ఆస్తికుడు కాడు; మహాభక్తుడు. అలాగే న్యూటన్ కూడా దేవుని గాఢంగా నమ్మినవాడే.
- మతం సైన్సును అణచివేస్తుందనేది చారిత్రకాధారాలు లేనిభ్రమ.
- గియార్డినో బ్రూనోను మతాధికారులు సజీవదహనం చేసింది అతని సైన్సు గురించి కాదు. అతని మతసిద్ధాంతాలను సహించలేక.
- అలాగే గెలెలియో సైన్సుపరంగా మతాధికారులవల్ల హింసలుపడ్డాడనేది కాకమ్మ కథ.
- సైన్సులో విప్లవాన్ని సాధించిన అయిన్‌స్టయిన్ "నిజమైన శాస్త్రపరిశోధనకు ఆధ్యాత్మిక అనుభవాన్ని మించిన చోదకశక్తి లేదు"న్నాడు.

* సైన్సును విసర్జించిన మతం గుడ్డిది. మతం తోడులేని సైన్సు గుడ్డిది అని సైన్సుకీ మతానికీవున్న మనోహరమైన బంధుత్వాన్ని ఎంతో అందంగా చెప్పారు ఐన్ స్టయిన్.
* నాస్తికత్వం సైన్సుకు అవసరం కాదుసరికదా, ప్రగతి నిరోధకం కూడాను, (ఇవి మొదటి వ్యాసంలోనివి)
* నాస్తికత్వం సైన్సుకే కాదు, 'కామన్ సెన్స్'కి కూడా శత్రువు.
* మనిషికి కళ్లుసైన్సు, కాళ్లుమతం అన్నారు అయిన్ స్టయిన్.
* సైన్సుకి, నాస్తికత్వానికి ముడి పెట్టే మనుషులున్నారు; వాళ్లది చాలా ప్రమాదకరమైన మూఢనమ్మకం.
* బ్రూనో సైంటిస్టు కాదనే విషయం మరచిపోకూడదు మనం.
* నిజంగా క్రైస్తవ మతం సైన్సుని ద్వేషించి తత్కారణంగా సైంటిస్టులను హింసించిందామతం? (లేదు)
* ఖగోళశాస్త్రంలో నమ్ముతూవచ్చిన టాలెమీ సిద్ధాంతాన్ని తునాతునకలు చేసిన వాడు కెప్లరు, గెలెలియో కాదు. అలాంటప్పుడు కెప్లర్ ని కాకుండా గెలీలియోని శిక్షించడం ఎందుకు జరిగిందో ఆలోచిస్తే బాగుంటుంది.
* మతం సైన్సుకి విరోధి అనే అసత్య ప్రచారం చేసేవాళ్లు వాస్తవాన్ని అబద్ధంగానే చూస్తారు.
* ఆర్యభటుడు, సుశ్రుతుడు, పతంజలి ప్రభృతులు మతంసాయంతోనే సైన్సుని దర్శించారు.
* కోపర్నికస్ స్వయంగా చర్చి ఉద్యోగి.
* సైన్సుకి మతం విరోధి అంటే నేనేకాదు, చరిత్ర అసలు ఒప్పుకోదు.
* ఒక్క నాస్తికుడు సైంటిస్టుగా పేరు తెచ్చుకున్నా నేను సంతోషిస్తాను. ఎందుకంటే నాకు అన్నిమతాలూ ( నాస్తికత్వంతో సహా ) సమానమే. (ఇవి రెండో వ్యాసంలోనివి.)

మొదటి వ్యాసాంతంలో [ఆర్థర్ కోస్లర్‌కి కృతజ్ఞతతో] అన్నాడు. అసలు మాతృకలో ఆర్థర్ కోస్లర్ ఏమన్నదీ నాకు తెలియదుకానీ, జ్యేష్ఠగారికి అర్థమైన తీరు కోడి సజ్జలు మెక్కిన వ్యవహారంగా వుంది. అలాంటి దురభిమాన పూరితమయిన విషయాలను పత్రికల కోసం వ్రాసేముందు ఆయన మరొకసారి ఆలోచించి వుండవలసింది.

మొదటి వ్యాసంలో ప్రారంభవాక్యంలో, "ప్రకృతి లక్షణాలను పరిశీలించి, అందినంత వరకు కొలతలుకట్టి, సూత్రీకరించడం సైన్సు కర్తవ్యం" అని నిర్వచించారు. ఇంత వరకు బాగానే వుంది. ఆ సూత్రాలనే సైన్సు సత్యాలంటుంది. ఆ సత్యాలను మతం ఆమోదిస్తుందా? అనేది ప్రశ్న. ఉదాహరణకు శూన్యం నుంచి సృష్టిజరగడానికి వీల్లేదని శాస్త్రం సూత్రీకరిస్తుంది. 'ఈ ప్రపంచాన్ని శూన్యం నుంచి దేవుడు సృష్టించలేదు' అని ఏ మతమైనా అంగీకరిస్తుందా? అంగీకరించదు. అంటే సృష్టి సిద్ధాంతం మతానికి ప్రాథమిక సత్యం. శాస్త్రానికి ప్రాథామిక అసత్యం. ఇక మతం సైన్సుకు విరుద్ధం కాకపోవడమెక్కడ? శాస్త్రం పరిశీలించి సత్యాలను నిర్ణయించుకోమంటుంది. మతం పరిశీలనతో నిమిత్తం లేకుండా పరమ సత్యాలను ఆమోదించమంటుంది. కాబట్టిన కుందేటికి మూడే కాళ్లనే తత్వమే మతం. తాను ప్రతిపాదించే సత్యాల్నీ, విలువల్నీ యే మతమూ ప్రశ్నించనీయదు. ఎప్పుడో, ఎవరో, ఏవో కొన్ని నిర్ణయాలు చేస్తే, వాటిని వ్యవస్థీకరించి, అనుల్లంఘనీయాలుగా శాసించిందే మతం. ఏమతానికైనా వర్తించే నిర్వచనం ఇదే. మతాలు తీసుకొన్న నిర్ణయాలు, చేస్తున్న

బోధనలు పరస్పర విరుద్ధాలు మాత్రమే కాక — సైన్సుకు కూడా విరుద్ధమనడానికి లక్ష వుదాహరణలు చెప్పవచ్చు.

ప్రతి మతమూ పరమ సత్యాలను ప్రతిపాదిస్తుంది. శాస్త్రం పరమ సత్యాలను ఆమోదించదు సత్యపరిశోధనలో నిన్నటి కంటె నేడు, నేటి కంటె రేపు అభ్యుదయాన్ని సాధిస్తూ, ఎప్పటికప్పుడు కొత్త నిర్ణయాలకు చేరుకొంటూ, సత్యాన్ని వాస్తవికతకు దగ్గర మదింపుగా పరిగణించే శాస్త్రం పరమసత్యాలను ఎలా ఆమో దిస్తుంది? ముందటి దాన్ని త్రోసివేసుకుంటూ వెనుకటి శాస్త్రీయ సత్యం పరిపక్వతవైపుకు సాగిపోతుంది. మతం ఉన్న చోట నుంచి కదలదు. ఐనప్పుడు మతానికీ, శాస్త్రానికీ మధ్య వైరుధ్యం లేక పోవడ మేమిటి? భూమి నల చదరపు బల్లగా వున్నదని మత గ్రంథాలన్నీ చెప్పినై, మతాలు నమ్మినై. అది శాస్త్రానికి విరుద్ధం కాదా? భూమి కేంద్రంగా మిగతా విశ్వమంతా పరిభ్ర మిస్తూ వుందని మతాలన్నీ చెప్పినై, నమ్మించినై. అది శాస్త్ర జ్ఞానాభివృద్ధికి విషప్రాయం కాదా? ఏ ఒక్క ప్రధాన విషయాన్ని కూడా అన్ని మతాలూ ఒక్కవిధంగా చెప్పలేదు. ఒకే మతం కూడా ఒక్క విధంగా చెప్పలేదు. అందుకే ఇన్ని మతాలూ, ఇన్ని శాఖా భేదాలూ. ఇలా సైన్సులో వీలవుతుందా? మనిషి మనిషికీ మతం వేరు, మతప్రమాణం వేరు — శాస్త్రానికి అలా వీలవు తుందా?

బైబిలు ఆదికాండంలోని సృష్టి క్రమమంతా అవాస్తవికం, అశాస్త్రీయం. ఆదం ప్రక్కటెముక నుంచి అవ్వ సృష్టించబడిందనీ, అందువల్ల ప్రతి మనిషికీ ఎడమ ప్రక్కటెముకల సంఖ్య ఒకటి తక్కువ అనీ ప్రచారమైంది. వెసాలియస్ శస్త్రపరీక్ష చేసిచూశాడు.

రెండు ప్రక్కల యెముకలు సమానంగానే వున్నై. ఆవిషయాన్ని ఆయన వెల్లడించాడు. బైబిలు బోధనకు విరుద్ధంగా చెప్పాడన్న కారణంగా ఇంక్విజిషన్ (మత విచారణ సభ) అతన్ని నాశనంచేయ బూనింది. 5వ ఛార్లెస్ చక్రివర్తి జోక్యం ఫలితంగా అతని శిక్ష తగ్గింది. పాప పరిహారార్థం జెరూసలేమ్ యాత్ర చేయమన్నారు. ఆయాత్రి నుంచి తిరిగివస్తూ ప డ వ మునిగి వెసాలియస్ (1514–63) మరణించాడు. ఇదేనా మతం శాస్త్రానికి విరుద్ధం కాకపోవడ మంటే? "మానవుడి శరీరతత్వమే సరిగా తెలియని మనకు ఆ త్మ త త్వ ం, దై వతత్వం ఎలా తెలుస్తాయి? అని ప్రశ్నించిన సర్వెటస్ని (1511 – 53) పట్టుకొని సజీవదహనం చేయించాడు జాన్‌కాల్విన్. అది కూడా శాస్త్రానికి దోహదం చేయడమేనా? నాస్తికులెక్కడయినా నాస్తికత్వం కోసం ఇలా శాస్త్రజ్ఞుల ప్రాణాలు బలితీసుకున్నట్లు చరిత్రలో రికార్డయివుందా?

మతం బోధించే అసత్యాల బండారాన్ని బయట పెట్టకుండా వున్నంతవరకు మతం సైన్సును నిరోధించదు. మతస్థులు యెవరైనా సైన్సు అభివృద్ధికి దోహదం చేస్తే, ఆ పనిని వారు మతస్థులుగా చేసినట్లు కాదు – శాస్త్రజ్ఞులుగా చేసినట్లే. దేవతారాధన, ఆధ్యాత్మిక చింతన, యోగాభ్యాసం సాధించలేనిది యేమీలేదని విశ్వసించే మతస్థులకు శాస్త్రసాధనను ఆశ్రయించవలసిన అవసర మేమున్నది? మతస్థులు బోధించే అసత్యాలకూ, మౌఢ్యానికీ భిన్నంగా రుజువైన సత్యాలను బయటపెట్టిన వారెవరైనా శాస్త్రజ్ఞు లవతారు గాని, మతస్థులెలా అవతారు? ఏ మేరకు వారు మత సూత్రాల నుంచి విభేదిస్తారో, ఆమేరకు వారు "అమతస్థులు" అవతారు. హేతువాద నాస్తిక పంథాలో ఆలోచించిన వారవతారు.

ఆమాటకు వస్తే, వారిలో మతవిశ్వాసంకంటే స్వతంత్ర జిజ్ఞాసా భాగమే యెక్కువనిపిస్తుంది. అనుచింతన కంటే అనంతరచింతనే యెక్కువనిపిస్తుంది. చివరకు సెయింట్ అగస్టిన్ వంటి మత భావుకుల పశ్చాత్తాపాలు కూడా అంతే. ఆ జిజ్ఞాసలో హేతువాద నాస్తిక ధోరణే కనిపిస్తుంది. కాకుంటే అగస్టిన్ లాంటివారు తమ సహేతుక ఆలోచనను తాబేలు మెడలాగా బాగా ముందుకు సాగనిచ్చి, పాపభయం తోచగానే కటిక్కిన వెనక్కు లాక్కుంటారు.

మతమనేది స్వతంత్రాలోచనను, నిశిత పరిశీలనను, నిర్ణయాల మార్పును అంగీకరించదు. ఈ ప్రాథమిక సత్యం తెలియనివారే మతం శాస్త్రానికి విరుద్ధం కాదని మాట్లాడగల్గుతారు. ఆస్తికత, మతం అనేవి సత్యాలైతే, ఇకస్వతంత్ర చింతనతో పని లేదు. అందుకే భారతీయదార్శనికులు కాని, గ్రీకుదార్శనికులు కాని, స్వతంత్రంగా చేసిన చింతన ఆస్తికచింతనకాదు. వారు సత్య దర్శనంకోసం మానసిక కృషి చేశారు. ఆసత్యం ఆస్తికతలో లేదు. అందుకనే వారి చింతన భౌతిక పరిధులను, భౌతిక వాస్తవిక వాదఛాయలను వీడలేక పోయింది. మానసిక సోమరులైన మతస్థులు పాతకాలపు దస్తరాల్లో వున్న ప్రతిదాన్నీ అవసరం వచ్చినప్పుడు అడ్డం వేసుకొంటూ దాన్ని మతం అని పిలుస్తున్నారు.

కాలగర్భంలో కలిసి పోయిన చరిత్రను బయటకు తీయడంలో చారిత్రికులెన్నో వ్యయప్రయాసలెదుర్కొంటున్నారు. అలా బయల్పడిన చరిత్రను తిరిగి పూడ్చడానికి జ్యేష్ఠ వంటివారు ప్రయత్నిస్తున్నారు. "పైథాగరస్ నుంచి టాలెమీ వరకు కొన్ని

శతాబ్దులుగా జరిగిన సైన్స్ పురోగమనానికి ఒక్క నాస్తికుడు కూడా సాయం చేయలేదు" అనేదాక ఆయన సాహసించారు. ఇదంతా "నేను చరిత్ర చదివి రాసిన వ్యాసం" అంటున్నారాయన. డెమోక్రిటస్ నాస్తికుడైనట్లు గ్రీకు చరిత్రలో లేదా? ల్యూక్రిటియస్ నాస్తికుడైనట్లు గ్రీకు చరిత్రలో లేదా? ల్యూక్రిటియస్ వ్రాసిన "విశ్వతత్వం" శాస్త్రగ్రంథం కాదా? పరమాణుతత్వానికీ, విశ్వ సిద్ధాంతానికీ ఆ ఎపిక్యూరియన్లు ఆలోచనా మార్గాన్ని సూచించ లేదా? నాస్తికుడైనందుకు మొదట మరణశిక్ష, పెరైకిల్స్ జోక్యం తర్వాత దేశబహిష్కరణశిక్ష విధించబడ్డ విశ్వపరిణామవాది అనాగ్జగొరస్ శాస్త్రజ్ఞుడు కాడా? ఆయనతో పాటు సృష్టివాదాన్ని తిరస్కరించిన ఆయన శిష్యుడు ఎంపిడోకిల్స్ నాస్తికుడు కాడా? ఇతర గ్రీకు దార్శనికులనైనా యే ప్రమాణాన్ని బట్టి మతస్థులుగా పరిగణించాలి? ఏ మతస్థులూ గ్రీకు శాస్త్రాన్ని ముందుకు తీసుకపోలేదు. నాటి గణాచారి (డెల్ఫిక్ ఆరేకిల్) మత చాదస్తాన్ని గ్రీకు తాత్వికులు ఆమోదించనే లేదు. ఈనాటి మత ప్రమాణాల ప్రకారం ఆనాటి గ్రీకు శాస్త్రజ్ఞుల్లో, తాత్వికుల్లో మతస్థులెవ్వరూ లేరు. వారంతా దార్శనికులే కాని మతస్థులు కారు. దర్శించే కొలదీ దార్శనికుడు మారతాడు. తత్వదర్శనం ఆస్తికత కాదు. తత్వశాస్త్రం మతం కాదు. సత్యదర్శనాన్ని వుపసంహరించు కోవడమే మతం.

ఇంకా కొంత ముందుకు తూలారు జ్యేష్ఠ: "ఒక్క నాస్తికుడు సైంటిస్టుగా పేరు తెచ్చుకున్నా సంతోషిస్తా" నన్నారు. ఆయన సంతోషంతో, దుఃఖంతో మనకు పని లేదు. ఆయన యెంత మంది శాస్త్రజ్ఞుల పేర్లు యెరుగుదురో, ఎలాంటి వారిని శాస్త్రజ్ఞులుగా

గుర్తిస్తారో, మనకు తెలియదు. మనకు తెలిసినంత వరకు ప్రఖ్యాత గణిత - భౌతిక - ఖగోళ శాస్త్రజ్ఞుడు ఫ్రెడ్ హాయల్ నాస్తికుడే, ప్రఖ్యాత భౌతిక విజ్ఞాని పీరీక్యూరీ నాస్తికుడే. ప్రఖ్యాత జీవ శాస్త్రజ్ఞులు జూలియన్ హక్స్లే, జే.బి.ఎస్. హాల్డేన్ నాస్తికులే. ప్రఖ్యాత మనోవిజ్ఞాన శాస్త్రజ్ఞుడు ఎరిక్ ఫ్రామ్ నాస్తికుడే. నాస్తికులైన శాస్త్రజ్ఞులు బహుళ సంఖ్యలో ప్రతి చారిత్రిక దశలోనూ వున్నారు. ప్రతి శాస్త్రశాఖలోనూ వున్నారు. ఒక్క సైన్సు రంగంలోనే కాదు - అన్ని వైజ్ఞానిక రంగాల్లోనూ నాస్తికులున్నారు. వారి పేర్లను వందల సంఖ్యలో కాదు, వేల సంఖ్యలో యివ్వవచ్చు. వివరాల కోసం ఆర్.పి.ఎ. వారి "రేషనలిస్ట్ ఎన్ సైక్లో పీడియా," "హు ఈజ్ హు" సంప్రదించ వచ్చు. నాస్తికులైన శాస్త్రజ్ఞులు ఈనాటి రష్యాలో వేలసంఖ్యలో ఉన్నారు. అంతకెన్నోరెట్లు పశ్చిమ యూరపులో, అమెరికాలో వున్నారు. నోబుల్ బహుమతి గ్రహీతల లోనే వందలాది నాస్తికులున్నారు. అమెరికన్ మనస్తత్వశాస్త్రజ్ఞుడు జేమ్స్ హెన్రీల్యూబా "బిలీఫ్ ఇన్ గాడ్ అండ్ ఇమ్మోర్టాలిటీ" అనే గ్రంథంలో శాస్త్రజ్ఞుల్లో, ప్రసిద్ధుల్లో 70 శాతం పైగా నాస్తికులున్నారని పెద్ద జాబితా ఒకటి ఇచ్చాడు. మతస్థుల దౌర్జన్యానికీ. అత్యాచారాలకూ భయపడ్డ శాస్త్రజ్ఞులు కొందరు తమ నాస్తిక భావాలను దాచుకోవచ్చు. ప్రజల మెప్పుకోసం కానీ, పామరుల దురభిమానానికి దడిసి కానీ దైవ విశ్వాసాన్ని నటించే వారు కొందరుండవచ్చు. బలవంత ఆస్తికత్వం ఆస్తికత్వం కాదు. శుద్ధనాస్తికత్వాన్ని బహిరంగంగా చాటిన శాస్త్రజ్ఞులకు 2000 యేండ్ల పై కాలం చరిత్ర వుంది. ఆ చరిత్రను బయటకు లాగితే, అది చివరకు ఆస్తికులు నాస్తికుల మీద కావించిన అత్యాచార చరిత్రగా, హత్యాకాండ చరిత్రగా తేలుతుంది.

ఆస్తికులైన కొద్ది మంది శాస్త్రజ్ఞుల గొంతులు పెద్దవి. శాస్త్రం నీడలోచేరి వారు మత గోల చేసేమాట నిజమే. అయితే శాస్త్రజ్ఞులైన నాస్తికులు నాస్తిక భజన చేయనంత మాత్రాన వారంతా ఆస్తికులై వుంటారని భ్రమించడం అవివేకం. అయినా సత్యాసత్య నిర్ధారణకు సంఖ్యా బలం నిదర్శనం కాదుకదా? సంఖ్యా బలాన్నిబట్టి నాస్తిక్యం ఆస్తిక్యంకంటే మిన్నఅని యెవ్వరూ అనడం లేదు.

కొన్ని వందల యేళ్ల పర్యంతం కొన్నివేల మంది శాస్త్రజ్ఞులచేత అప్రశ్నితంగా ఆమోదించబడుతూ వచ్చిన సిద్ధాంతాలు సైతం ఒక్క శాస్త్రజ్ఞుడి ప్రశ్నకు తట్టుకోలేక తల క్రిందులైన సందర్భాలు యెన్నో వున్నాయి. అందువల్ల శాస్త్రం మారుతూ వుంటుందని అర్థమవుతుంది. సత్యం దాని ఔచిత్యానికి గీటు రాయి. ఎన్ని వేల సంవత్సరాలు గడచినా ప్రశ్ననూ, సంశయాన్నీ ఆమోదించని మతం శాస్త్రానికెలా తోడ్పడుతుందో అర్థం కాదు. శాస్త్రం విశ్వాసాన్ని ప్రశ్నిస్తుంది, మతం ప్రశ్నను నిషేధిస్తుంది. ఎవరో కొంతమంది శాస్త్రజ్ఞులు తమ వ్యక్తిగత విశ్వాసాలను కొన్నింటిని పదేపదే వల్లించినంత మాత్రాన అది శాస్త్రమైపోదు. మత విశ్వాసం శాస్త్రంలో భాగం కాదు. శాస్త్రం మత విశ్వాసంలో భాగం కాదు. శాస్త్రం దేవుణ్ణి గురించి చెప్పదు, మతాన్ని గురించి చెప్పదు. ఏనాడూ చెప్పలేదు. "అయితే నాస్తికత్వాన్ని గురించి మాత్రం చెపుతుందా?" అని ప్రశ్నించవచ్చు. నేరుగా చెప్పదు - అలా చెప్పే కార్యక్రమం దానిదికాదు. సైన్సు ఫలితాల్లో నాస్తికత్వం ఒకటి. సైన్సు ధ్యేయం నాస్తికత్వం కాదు. దాని లక్ష్యం సత్యం. నాస్తికత్వం సత్యం. మతం సైన్సుకు ఫలితమూ కాదు; లక్ష్యమూ

కాదు. అయితే సైన్సు ఫలితాల్లో నుంచి నాస్తికత్వాన్ని తొలగించడం అసాధ్యం. ఎందుకంటే సైన్సు సత్యాన్ని శోధిస్తుంది. శోధించి నిర్ణయించిన సత్యాల్లో దేవుడు లేడు.

దేవుడి పేరుతో చెప్పబడిన విజ్ఞాన మంతా ఒకనాటి విజ్ఞానం; ఈనాటికది అజ్ఞానం; మతసంప్రదాయం పరమ సత్యాలుగా చెప్తూ కొంటూ వచ్చినవన్నీ పరిమిత సత్యాలు; ఈనాడవిఅసత్యాలుఅని శాస్త్రం నిర్ణయాలు చేస్తూ వచ్చింది; సైన్సు అంతా అదే. మతం చెప్పిన సత్యాలనన్నిటినీ ఆమోదిస్తే, ఇంకా సైన్సు ఎక్కడ నుంచి వస్తుంది? 'దైవవాక్కు' లైన వేదాల్లో, బైబిల్లో, ఖురాన్‌లోనే అంతా వుంటే ఇంకా శాస్త్ర మెందుకు? అంతా వాటిలోనే వున్న దనుకుంటే గుర్రాలూ, గాడిదలూ, లొట్టిపిట్టలూ తప్ప మనకు వాహనాలుండేవి కావు. సంప్రదాయికంగా వచ్చినవన్నీ మత సత్యాలే. వాటిని త్రోసి పుచ్చడమే శాస్త్రం వుద్యోగంగా పరిణమించింది. ఆ తీరు గిట్టని మతం పాశ్చాత్య దేశాల్లో నిన్న మొన్నటి దాక శాస్త్రాన్ని దిగ్బంధం చేసి వేధించింది.

ఈ దేశలో ఆధునిక విజ్ఞాన శాస్త్రం "పుట్ట లేదు" గనుక— కొంత వయసు వచ్చిన తర్వాత అది యితర దేశాల నుంచి యిక్కడకు దిగుమతి అయింది గనుక — ఇక్కడి మతానికి సైన్సును రభస పెట్టే ఛాన్సు దొరకలేదు, ఎక్కడైనా ఒకరు 'కుంయ్' మన్నా దాన్నెవరూ లెక్క చేయలేదు. ఇప్పుడు సైన్సును కాదనే దమ్ము మతానికి లేదు. అందుచేత సైన్సు మతాన్ని సమర్థిస్తుందనీ, మతం లేని సైన్సు గుడ్డిదనీ, మతిలేని వాదాన్నొక దాన్ని లేవదీశారు మతవాదులు. దీనికి అయిన్‌స్టయిన్ వంటి వారి

రచనల నుంచి కొటేషన్లను వక్రీకరించి పేర్కొంటున్నారు. అయిన్‌స్టయిన్ అలా అనలేదు - ఎలా అన్నాడో మరొక చోట చూద్దాం. అంతేకాక శాస్త్రజ్ఞులు దేవుడినీ, మతాన్నీ రిడిస్కవర్ చేస్తూన్నారనీ, రి ఎస్టాబ్లిష్ చేస్తూన్నారనీ చంకలెగుర వేస్తున్నారు. పాశ్చాత్యులు మన వేదాల ముల్లెను దొంగిలించుకొని వెళ్ళి అధునిక విజ్ఞానానికి పునాదులు వేశారని వాదించే ప్రబుద్ధులూ ఉన్నారు. మరి ఆ పాశ్చాత్య సోమకాసురుణ్ణి సంహరించి వేదాలను మోసుక రావడానికి వీరు మత్స్యావతారాన్ని యెప్పుడు పంపుతారో! ఈదంభమే చివరకు మనవారికి దక్కిన వైజ్ఞానిక వారసత్వం!

దేవుడనండి - ఆత్మ అనండి - చైతన్యమనండి - దాన్ని మరేమైనా అనండి - ఈ భౌతిక ప్రపంచానికి భిన్నంగా, అన్యంగా మరొకటి వున్నదనే వాదం ఆస్తికత్వం; లేదనే వాదం నాస్తికత్వం. ఈ నిర్వచనాన్ని పాక్షికంగానైనా ఆమోదిస్తే - సైన్సు పరంగా ఆలోచించేది, పరిశోధించేది భౌతిక అస్తిత్వాన్నే కాని, "పర బ్రహ్మతత్వాన్ని" కాదు. కాబట్టి - ఆస్తికత సైన్సు పరిధి లోనిది కాదని తేలుతుంది. అస్తిత్వాన్ని (existence) గురించి సైన్సు చేసే ఏనిర్ణయాన్నయినా నాస్తికులు ఆమోదిస్తారు. అనాది నుంచీ నాస్తికులూ, స్వభావవాదులూ, భౌతికవాదులూ లేవంటూ వస్తున్న దైవం, ఆత్మ, పరలోకాదులను గురించి యింతవరకు యే శాస్త్రజ్ఞుడూ ప్రయోగాలు చేయలేదు. ఏనాడూ, ఏ శాస్త్రజ్ఞుడూ ఇంత వరకు అవి వున్నట్లుగా రుజువు చేయలేదు. కాబట్టి సైన్సుకు దేనితో సంబంధమున్నట్లు? ఉన్న ప్రపంచంతోనా, లేక ఉన్నదను కొంటున్న లేని దేవుడి తోనా? నాస్తికత తోనా, ఆస్తికత తోనా? సైన్సు దేన్ని సమర్థిస్తున్నట్లు? నాస్తికతనా, ఆస్తికతనా?

అయినేదో 'కామన్ సెన్స్' అంటున్నారు – దాన్నే చెప్పమనండి సైన్సుకు దేనితో సంబంధమో!

శాస్త్రీయత అంటే హేతుబద్ధతే. హేతువాదమనేది శాస్త్రీయ వాదమే. హేతువాదాన్ని మూఢనమ్మక మనడ మంటే, సైన్సును ఇరేషనల్ అనడమే నన్నమాట! ఇంతటి విపరీత వైజ్ఞానిక దృక్పథం కలవారికి సైంటిస్టులలో నాస్తికులెలా కన్పిస్తారు? కేవలతర్కంకానట్టి శాస్త్రీయ హేతువాదం భౌతికవాస్తవిక వాదానికి దారి తీస్తుంది. అందువల్ల శాస్త్ర విజ్ఞాన పరిధి పెరిగే కొలది భౌతిక వాస్తవికవాదం విస్తృత మవుతుంది. అందువల్ల అది మతానికి విరుద్ధం. మతం మారదు. మార్పును అంగీక రించదు. పరమ సత్యాలను పట్టుకొని కూర్చుంటుంది. అందువల్ల మతం శాస్త్రాన్నీ, శాస్త్రపద్ధతినీ అంగీకరించదు. అంగీకరిస్తే మతం కాకుండా పోతుంది.

గ్రీకు నాగరికత శిథిలమయ్యాక యూరపులో అంధ యుగం గడిచింది. దానికి కారణం క్రైస్తవ మతం అని చరిత్రకారులంతా ఘోషించి రికార్డు చేశారు. పరిస్థితి అదికాగా, అప్పుడు మతాధికారులే సైన్సులో కృషి చేశారంటున్నారు జ్యేష్ఠ. అది అబద్ధం. మధ్య యుగాల్లో గ్రీకు శాస్త్రీయ – తాత్విక సాహిత్యాన్ని అరబ్బీలోకి మార్చినవారు కానీ, అరబ్ దేశాల్లో స్వతంత్రంగా భౌతిక రసాయనిక శాస్త్రాల్లో ప్రయోగాలు నిర్వహించిన వారు కానీ స్వతంత్ర జిజ్ఞాసుషలే కాని ముస్లిములు కూడా కారు. 13 వ శతాబ్దంలో అరబ్ శాస్త్రాన్ని అధ్యయనం చేసి విజ్ఞాన శాస్త్రానికి యెంతో సేవచేసిన రోజర్ బేకన్, ఆల్బర్టస్ మాగ్నస్ లను క్రైస్తవ మతస్థులు వేటాడి వేధించారు. శాస్త్రజ్ఞానం యొక్క సమాధుల మీదనే

క్రైస్తవ మతం నిర్మాణమైంది అనే చారిత్రక సత్యాన్ని విస్మరించి మధ్యయుగాల్లో అక్కడక్కడ చుక్కల్లా కన్పించే శాస్త్రజ్ఞులకు మతాన్ని దత్తత యివ్వడానికి పూనుకోవడం విజ్ఞత కాదు. కార్డినల్ అలియాకస్, నికోలస్, ఓర్స్మం వంటి మత గురువులక్కడక్కడ శాస్త్రజ్ఞానంలో కృషి చేసినా, అప్పటికి ఆ యా ప్రదేశాల్లో మతం బాగా నిలదొక్కుకోలేదని అర్థమవుతుంది. క్రైస్తవం కుదురుకొంటున్న తాత్త్విక దశలోని అవ్యవస్థ ఇస్లాం మతస్థాపనకు దారి తీసింది. ఆ అవ్యవస్థ కొనసాగిన కాలంలో మతోద్యోగుల్లో కొందరు స్వతంత్ర జిజ్ఞాసువులు వున్నంత మాత్రాన, మతం శాస్త్రాన్ని ప్రోత్సహించినట్లు కాదు.

అయితే మత విశ్వాసం కలవారు శాస్త్రజ్ఞాన విషయాలను ఎలా కనుక్కున్నారు? అనేది అర్థంలేని ప్రశ్న. కెప్లర్, న్యూటన్, మెండెల్ ప్రభృతుల మత విశ్వాసాలు వారిచేత శాస్త్ర పరిశోధనల్ని జరిపించలేదు. ఏ శాస్త్రజ్ఞుడు ఏ పరిశోధన చేసినా, మతస్థుడుగా చేయడు – మనిషిగా చేస్తాడు; శాస్త్రజ్ఞుడుగా చేస్తాడు. అలా చేసి కనుక్కునేది భౌతిక విజ్ఞాన సూత్రాలనే కానీ, అభౌతిక ఆధ్యాత్మిక ఆస్తిక సూత్రాన్ని కాదు. కోపర్నికస్, కెప్లర్, న్యూటనులు బైబిలు భక్తులై వుంటే – భూకేంద్ర సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తూ సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని ముందుకు నెట్టడం ఎలా సాధ్యమయ్యేది? మెండెల్ మత నమ్మకం బైబిల్‌లోని సృష్టి సిద్ధాంతాన్ని ఆమోదిస్తే, జన్యు శాస్త్రానికి పునాదులు వేసిన సంకర జాతుల ప్రయోగాలు ఎలా చేయగల్గాడు?

కాబట్టి వారి క్రైస్తవ మత విశ్వాసాన్నే మనం శంకించవలసి వస్తుంది. అది హృదయ పూర్వక మేనా అని ప్రశ్నించాలని

పిస్తుంది. కనీసం వారు ప్రతిపాదించిన అంశాల వరకైనా బైబిలుకు వ్యతిరేకంగా చేశారని మనం అంగీకరించాలి. అంటే వారు చేసినవి శాస్త్ర నిర్ణయాలే కాని, మతనిర్ణయాలు కావు. బైబిలును వారు ఆమోదిస్తే, ఇకవారు స్వయంగా చేసే నిర్ణయాలేముంటాయి? అప్పుడవి శాస్త్రనిర్ణయాలు కాక, మత నిర్ణయాలయ్యేవి. అవి మత నిర్ణయాలు కావుకాబట్టే మతస్థులు తమ మత ధర్మం ప్రకారం శాస్త్రజ్ఞుల్ని హింసించి, అత్యాచారాలూ, హత్యా కాండలూ జరిపారు.

డార్విన్ పెంపొందించిన జీవ పరిణామ సిద్ధాంతం మత గ్రంధాలన్నిటికీ విరుద్ధమే. ఆయన క్రైస్తవుడుగా పెరిగి, అజ్ఞేయవాదిగా మారి, చివరకు నాస్తికుడుగా పరిణతి చెందాడు. ఆయన సిద్ధాంతం బైబిలు వూపిరి తీసింది. హేతువాదానికి కొత్త వూపిరి పోసింది. ఆయన మరణానంతరం ప్రచురించబడ్డ స్వీయ చరిత్రలోని భాగాలు ఆయన నాస్తికతను ధృవపరుస్తున్నాయి. థామస్ హక్స్లే వంటి పలుకుబడిగల వ్యక్తుల అండ వున్నప్పటికీ, సభల్లో డార్విన్ మీద కుళ్లిన కోడిగుడ్లూ, పేడ సుద్దలూ పడక తప్పలేదు. కాకుంటే ఆయనకు బ్రూనో గతి తప్పేది. నిజానికి బ్రూనో సజీవదహనం తర్వాత 250 సంవత్సరాలకు పరిణామ సిద్ధాంతం ద్వారా డార్విన్ రేపిన దుమారం మతాన్ని చావుదెబ్బ కొట్టింది. అప్పటికే హేతువాదం మతస్థులకు అలవి కాకుండా బలం పుంజుకొంది. అందుచేత అప్పటికి మతస్థులు గుటకలు మ్రింగి కూర్చున్నారు. ఇప్పటికీ క్రిందబడి పోరాడుతున్నారు.

మతస్థులు కూడా మనుషులే కాబట్టి, మనుషులు జిజ్ఞాసువులు కాబట్టి, శాస్త్రజ్ఞులు మత విశ్వాసం కలవారయినా వారి పరిశోధనలు మత కుడ్యాలను తుత్తునియలు చేశాయి. మతం శాస్త్రానికి చోదక శక్తి కావడం వల్ల ఆపని జరిగిందా? కాదు – వారు శాస్త్రాభివృద్ధికి మనుషులుగా, శాస్త్రజ్ఞులుగా తోడ్పడ్డారు కాని, మతస్థులుగా కాదు. నిజానికి శాస్త్రం పట్ల మతానికున్న విరుద్ధ వైఖరినీ, నిరోధక శక్తినీ వారి శాస్త్రీయజిజ్ఞాస, సత్యాన్వేషణాసక్తి జయించిన వనాలి.

చరిత్రను తప్పుగా చూపాలనే మూర్ఖ ప్రయత్నం జ్యేష్ఠలో బలంగా కన్పిస్తుంది. అందుకోసం "క్రైస్తవ మతం కోపర్నికస్ కనుగొన్న సూత్రాలను ఖండించనూ లేదు" అని అతిచవుక బారు అబద్ధాన్ని ఆడేందుకు సిద్ధ మయ్యారు. కోపర్నికస్ సిద్ధాంతం బ్రతికి బట్ట కట్టిందాకా కోపర్నికస్ బ్రతక లేదు. సూర్య కేంద్ర సిద్ధాంతం మతానికి అంత హానికరమైనదని కోపర్నికస్ బ్రతికి వుండగా మతస్థులు గుర్తించ లేదు. అందువల్లనే ఆయన్ని సహజ మరణం పొందనిచ్చారు. సూర్యుడి చుట్టూ భూమ్యాది గ్రహాలు తిరుగుతున్నాయనే సిద్ధాంతాన్ని కోపర్నికస్ ప్రతిపాదించినపుడు మార్టిన్ లూథర్ ఆయన్ని 'ఖగోళ శాస్త్రాన్ని తలక్రిందులు చేయుడానికి బయలుదేరిన ఫూల్'గా వర్ణించాడు. "సూర్యుణ్ణి నిలబెట్టి, దాని చుట్టూ భూమిని తిప్పుతున్న నీచుల్ని పట్టి శిక్షించ" మని మెలాంక్ థాన్ అనే మతాధిపతి మేజిస్ట్రేట్లతో గోల పెట్టాడు. అయితే ఈమత నాయకులిద్దరూ భూస్వాముల మీద తిరుగుబాటు చేసిన లక్షలాది రైతుల్ని చిత్రవధ చేయడంలో నిమగ్నులై పోయారు. ఆ ఒత్తిడిలో కోపర్నికస్‌ను పెద్దగా పట్టించుకోలేదు. కోపర్నికస్ కూడా తన సిద్ధాంత గ్రంథాన్ని రచన పూర్తయిన తర్వాత 30

సంవత్సరాల దాకా అచ్చుకాకుండా దాచిపెట్టుకున్నాడు. కారణం ఇంక్విజిషనే. తాను ప్రతిపాదించిన సిద్ధాంతం బైబిలుకు వ్యతిరేకమనీ, దాన్ని మతం సహించదనీ అతనికి తెలుసు. కాబట్టి ప్రచురించడానికి భయపడ్డాడు. ఆ భీతిని ఆయన గ్రంథ పీఠికలో వెల్లడించాడు. పుస్తకప్రచురణ ఆలస్యంచేసి తన మిత్రుల మధ్య ఆ పుస్తక విషయాలను ప్రచారం చేశాడు. "Though I know that philosopher's ideas do not depend on the views of the multitude.... I was long undecided as to whether it would not be best to delay making my work public and limit myself to conveying its essence to my friends" అని రాసుకున్నాడు పీఠికలో, ఆయన మిత్రులు రెటికస్ ప్రభృతులు పోప్ అనుమతి సంపాదించి, అదొక పరికల్పన (హైపోథీసిస్) మాత్రమే అని ఓసియాండన్ అనే మతాధిపతి చేత పీఠిక వ్రాయించి, పోప్‌కే ఆ పుస్తకాన్ని అంకితం యిస్తూ అచ్చు వేయించవలసి వచ్చింది. చివరకు కోపర్నికస్ మరణశయ్య మీద అపస్మారక స్థితిలో వున్నప్పుడు ఆ గ్రంథం అచ్చు ప్రతిని ఆయన చేతికి తాకించారు.

అయితే ఈ పుస్తకం భూమిని ప్రపంచ కేంద్రస్థానం నుంచి ఇంతగా తొలగిస్తుందని గ్రహించగల మానసిక స్పర్శజ్ఞానం నాటి మతస్థులకు లేక పోయింది. పైగా వారి కేంద్రీకరణ అంతా ముఠాల అంతఃకలహాల మీద వుంది. 1600 వ సంవత్సరంలో బ్రూనో సజీవదహనంతో గోల రేగింది. మతం మేలుకుంది. 1615 లో గెలెలియో మీద మొదటిసారి విచారణ జరిగినప్పుడు ఆ పుస్తకం రచ్చ కెక్కింది. 1616 లో ఇంక్విజిషన్ ఆ పుస్తకాన్ని

అప్పటికి కోపర్నికస్ మరణించి 73 సంవత్సరాలైంది. మరి ఆ నాటికి – అంటే 1600 నాటికో, లేక 1616 నాటికో – కోపర్నికస్ బ్రతికి వుంటే చర్చియేమీ చేసేది కాదా? ఇదేనా మతం. 'కోపర్నికస్ కనుగొన్న సూత్రాలను ఖండించక పోవడం' అంటే? ఇదేనా మతం. శాస్త్రానికి సహాయం చేయడమంటే? ఒక శాస్త్ర గ్రంథాన్ని నిషేధించిన మతం శాస్త్ర పురోగమనానికి సహాయపడిందని కానీ, విరుద్ధం కాదని కానీ, విషప్రాయం కాదని కానీ వ్రాయడానికి సిగ్గు పడ వద్దటండీ? శాస్త్రజ్ఞుడు చచ్చేదాకా తన పుస్తకాన్ని తాను చూచుకోలేని పరిస్థితుల్ని కల్పించిన మతం సైన్సుకు సహాయకారి అని వైజ్ఞానిక నిజాయితీకల యే పెద్దమనిషీ అనడు. అసహనం మతానికి మారుపేరు. అందువల్ల ఆనాటి శాస్త్రజ్ఞులంతా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని, పిల్లుల్లా వినమ్రులయి వుండేవాళ్లు. అయితే వారికందరికీ మహాభక్తులని సర్టిఫికెట్లిస్తున్నారు జ్యేష్ఠ. పైగా "కోపర్నికస్ స్వయంగా చర్చి వుద్యోగి" అంటున్నారు. ఇలాంటి పురాణాలతో శాస్త్రం ముందుకు సాగదండీ!

జియార్డినో బ్రూనో చరిత్ర జగత్ప్రసిద్ధం. ఇంక్విజిషన్ ఆయన్ని సజీవ దహనం చేయించింది. కాని జ్యేష్ఠ "జియార్డినో బ్రూనోను మతాధికారులు సజీవ దహనం చేసింది అతని సైన్సు గురించి కాదు; మత సిద్ధాంతాలు సహించలేక" అంటున్నారు. ఆ తర్వాత, అసలు "బ్రూనో సైంటిస్టు కానేకాదు పో" మ్మని మరొక కొత్త రహస్యాన్ని బయట పెట్టారు! ఈ విపరీత చారిత్రక వ్యాఖ్యానమూ, దుష్ట శాస్త్రీయ దృక్పథమూ మత వారసత్వమే. మతం చెప్పే తప్పుడు ప్రాకృతిక విజ్ఞానానికి విరుద్ధంగా, సత్యానికి దగ్గరగా శాస్త్రజ్ఞులు ప్రకృతి సూత్రాలను వివరిస్తే – అది మత

సిద్ధాంత విభేదమవుతుందా? ఆ ప్రమాణం ప్రకారం ఏ శాస్త్రి సూత్రం మత సూత్రానికి విరుద్ధం కాదు? మతంతో విభేదించే శాస్త్రీయ సూత్రాలను శాస్త్రజ్ఞులు వెల్లడిస్తే, అందుకు మతం శాస్త్రజ్ఞుల మీద దండయాత్ర చేస్తే, ఆ పని మత సిద్ధాంతాలను సహించ లేక చేసినట్లా? బ్రూనో ప్రచారం చేసింది మరొక మతాన్ని కాదు. అదొక శాస్త్రీయ సిద్ధాంతం. అది సామాన్య మైనదీ కూడా కాదు. అది కోపర్నికస్‌కు సాధ్యం కానిదీ, కోపర్నికస్ సిద్ధాంత తార్కిక ఫలితంగా రాబట్టిందీ, శాస్త్రి బద్ధమైనదీ, తాత్వికమైనదీ కూడా. బ్రూనో శాస్త్రిజ్ఞుడు కాకపోతే, శాస్త్రజ్ఞానం మీద ఆధారపడి ఆ నిర్ణయాలు చేయకపోతే, డొమినికన్ చర్చిమత సిద్ధాంతం ప్రకారం అనంత విశ్వ సూత్రాలను వివరించాడా? ఆయన డొమినికన్ సన్యాసికాడు. ఆ బురఖా యేనాడో వదిలి ఆయన స్విట్జర్లాండు పారిపోయాడు. అక్కడి మతస్థులు ఫ్రాన్సుకు తరిమారు. ఫ్రాన్సులోని మతస్థులు ఇంగ్లండుకు తరిమారు. అక్కడ కొంత గాలిపీల్చుకున్నా, అక్కడా ఆయనకు కాలు నిలువనీయలేదు. జర్మనీ చేరుకున్నాడు: విచారణ కోసం మాతస్థులు ఇటలీకి పిలిపించు కున్నారు. విచారించారు, ఆరు సంవత్సరాలు చెరసాలలో బంధించారు. చివరకు కసితీరక 1600 ఫిబ్రవరి 17 న సజీవ దహనం జేశారు. జరగ నవసరం లేని యింతపని యెందుకు జరిగింది? "సహించలేని మత సిద్ధాంతాలు" బ్రూనో యేమి చెప్పాడు? చెప్పినా, ఇంత విద్వేష పూరిత మయిన పాశవిక పూర్వ న్యాయానికి మతం సంజాయిషీ యేమిటి? దీన్ని ఏదో ఒకమిషతో సమర్ధించ బూనడం అమానుషం కాదా?

బ్రతకనిచ్చిన 52 యేళ్ల జీవితంలో – ప్రవాసంలో, ఖైదులో గడపిన కాలం పోను మిగతా రోజుల్లో – బ్రూనో చేసిందేమిటి? కోపర్నికస్ సిద్ధాంతాన్ని దాని తార్కిక పరిధుల దాకా తీసుక వెళ్లి ఈ విశ్వం అనంతం పొమ్మన్నాడు. అనంతుడు, ఆద్యుడు ఎగిరి పోయాడు. అప్పటిదాకా అంతటి ప్రమాదకరమైన శాస్త్రీయ సత్యం, తాత్విక సత్యం ఆ సిద్ధాంతంలో దాగివుందని మతస్థులు గుర్తించ లేదు. ఎందుకంటే విశ్వం అనంతమయితే, ఇక దేవుడెక్కడ వుంటాడు? ఇందులో అతని లోకం భాగమైతే, దీని నియమాల ప్రకారం అతనూ బద్ధమై వుండవలసిందే కదా? అందువల్ల బ్రూనో బ్రతికితే బైబిలు చస్తుందని మతస్థులు భయ పడ్డారు. బ్రూనోను చంపితే బైబిలు బ్రతుకుతుందని ఆశించారు. చివరకు బ్రూనో చరిత్ర వెలుగుకూ, బైబిలు మనుగడ చీకటికీ చిహ్నంగా నిలిచి పోయినై. ఎ.ఎన్. వైట్ హెడ్ అన్నట్లుగా ఈనాటి శాస్త్రానికి ఈ రూపును యిచ్చినవాడు బ్రూనో.

అయితే బ్రూనో శాస్త్రజ్ఞుడు కాదంటారు జ్యేష్ఠ! ఏ ప్రమాణం ప్రకారమో వివరించ లేదు. ఐన్‌స్టయిన్‌ని శాస్త్రజ్ఞుడని అంగీక రించారు జ్యేష్ఠ. ఏ ప్రమాణం ప్రకారమో వివరించ లేదు. న్యూటన్ సిద్ధాంత పునాదుల మీద నుంచి ఈనాడు అయిన్ స్టయిన్ సాపేక్ష సిద్ధాంత నిర్మాణం చేసాడు. ఆనాడు కోపర్నికస్ సిద్ధాంతం మీద ఆధారపడి బ్రూనో అనంత విశ్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. బ్రూనో సైంటిస్టు కాకపోతే, అయిన్ స్టయిన్ కూడాకాదు. కోపర్నికస్, న్యూటన్‌లు కూడాకాదు. వారు యే మేరకు శాస్త్రజ్ఞులో బ్రూనో కూడా ఆ మేరకు శాస్త్రజ్ఞుడే. అనంతవిశ్వ సిద్ధాంతం సైన్సు కాకపోతే, సాపేక్ష సిద్ధాంతం సైన్సెలా అవుతుంది?

ప్రపంచ వైజ్ఞానిక చరిత్ర గ్రంథాలన్నిటిలోనూ, ఎన్ సైక్లో పెడియాలన్నిటిలోనూ వున్న వాస్తవిక చరిత్రకు జ్యేష్ఠ కొత్త రంగు పూయడానికి ప్రయత్నిస్తున్నట్లుంది. ఈ ధోరణి ఆరోగ్యకరమైన వైజ్ఞానిక సంప్రదాయం కాదు. ఇలా చరిత్రను వక్రీకరించడం హేయం. ఇలాంటి వక్రీకరణ సామాగ్రిట్లు దాపురించడం వల్లనే చాల సందర్భాల్లో నిజమైన చరిత్ర మరుగునపడింది. మన రాగ ద్వేషాలు చరిత్రను కలుషితం చేయడానికి అవకాశం యిస్తే, అది చివరకు మానవతనే కలుషితం చేస్తుందని గమనించాలి.

ఈ చరిత్ర వక్రీకరణలో భాగంగానే "గెలెలియో సైన్సు పరంగా మతాధికారుల వల్ల హింసలు పడ్డాడనేది కాకమ్మ కల" అంటూ మరొక కాకమ్మ కథ చెపుతున్నారు జ్యేష్ఠ. ఈ వైఖరికి కారణం అజ్ఞాన మనుకోను. ఇది ఉద్దిష్ట సామాజిక నేరం.

1633 లో 70 యేళ్ళ వయసులో తీవ్ర అనారోగ్య స్థితిలో వున్న గెలెలియోని పోప్ బలవంతంగా ఫ్లారెన్సునుంచి రోమ్‌కు పిలిపించాడు. అతను రాలేడని టస్కనీ ప్రభువు అభ్యర్థన పంపితే "రాలేకపోతే గూళ్లు బిగగట్టి సంకెళ్ళువేసి వూరూరా వూరేగిస్తూ తీసుకరమ్మని" దూతల్ని పంపాడు. ఇంక్విజిషన్ ముందు గెలెలియోను నిలిపాడు. గెలెలియో మీది నేరారోపణ, మతవిచారణ సభ చెప్పిన తీర్పు వింటే – మతం అనే చీడ మానవాభ్యుదయాని కెంత హానికరమైనదో తెలుస్తుంది:

"సూర్యుడు కదలడనీ, ఈ ప్రపంచానికి కేంద్రమనీ అనడం అబద్ధం. తాత్వికంగా దోష భూయిష్టం. పవిత్ర వేదాలకు విరుద్ధం. భూమి విశ్వానికి కేంద్రం కాదనడం, అది కదులుతున్నదనడం: ఆ కదలిక దైనిక చర్య అనడం అబద్ధం. తాత్వికంగా అసత్యం'

మతరీత్యా తప్పుడు విశ్వాసం. అలాంటి ప్రమాదకరమైన అభి ప్రాయాన్ని నిర్మూలించడం కోసమూ, కాథలిక్ సత్యానికి హాని జరిపే చొరవ దానికి లేకుండా చేయడం కోసమూ ఈ సిద్ధాంతాన్ని ప్రబోధించే పుస్తకాల్ని నిషేధిస్తూ, అది తప్పని ఖండిస్తూ, పవిత్ర వేదాలకు విరుద్ధమంటూ, ప్రభువు ఏసుక్రీస్తూ — ఆయన మహామాత వర్జిన్ మేరీల పవిత్ర నామాలను జపిస్తూ పవిత్ర సభ డిక్రీ యిచ్చింది. చివరి తీర్పు చెపుతున్నాం .... విచక్షణ చేసి మా తీర్పును ప్రకటిస్తున్నాం. "గెలెలియో! నీవు దోషివి. నీవు వ్రాయక పూర్వమే ఈ విషయాలు మత విరుద్ధాలని నీకు తెలియ జేయ బడింది. నీవు చేసిన యీ ఖేదకరమైన, ప్రమాదకరమైన దోషానికి నిన్ను శిక్షించకుండా వదలడానికి వీల్లేదు. భవిష్యత్తులో జాగ్రత్త పడేందు కోసమూ, ఇదేరకమైన తప్పు మళ్లీ యెవరు గానీ చేయకుండా యిది వుదాహరణగా వుండేందు కోసమూ నిన్ను క్షమించడానికి వీల్లేదు. నీ పుస్తకం బహిరంగ శాసనం ద్వారా నిషేధింపబడుతుందని డిక్రీ యిస్తున్నాము .... మా నిర్ణయం ప్రకారం ఈ మూడు సంవత్సరాలూ జైల్లో కూర్చుని పాప పరి హారార్థం వేదంలోని యేడు రుక్కుల్ని వారానికి ఒకసారి జపిస్తూ వుండు" ఇది గెలెలియో మీద చేసిన తీర్పులో కొంత భాగం. (తీర్పు పూర్తి పాఠం ఇంగ్లీషులో ఈ వ్యాసం చివర అను బంధంగా యివ్వబడింది.)

ఈ తీర్పులో వాస్తవం కండ్లకు కట్టినట్లు కన్పిస్తుంది. ఇలాంటి దాన్ని "గెలెలియో సైన్సు పరంగా మతాధికారుల వల్ల బాధలు పడ్డారనేది కాకమ్మ కల" అని జ్యేష్ఠ గారు తేలికగా వ్రాయడం ఎంత దుర్మార్గమండీ! ఇలాంటి వారు ఉపాధ్యాయ

వృత్తిలో వుంటే, ముందు తరాలవారి మెదళ్లు విషపూరితం కాక తప్పేదేముంది?

ఖైదులో ముసలి గెలెలియో క్రుంగి పోయాడు. బలవంతం మీద సూర్యకేంద్ర సిద్ధాంతం తప్పని అంగీకరించినా, శిక్ష తప్ప లేదు. ఖైదులో అతని కండ్లు పోయినై. గుడ్డితనానికి తోడు చెవుడు కూడా దాపురించింది. చివరకు దారుణ పరిస్థితుల్లో, గృహ నిర్బంధంలో 78 వ యేట మరణించాడు. ఇంకా దారుణమేమంటే అతని శవాన్ని క్రైస్తవుల శ్మశాన వాటికలో పూడ్చనీయలేదు. సైన్సుపరంగా గెలెలియో పడ్డ యీబాధల్ని కాకమ్మకలగా వర్ణించే భావదౌర్భాగ్యాన్ని యేమనాలి? ఈ ఘోరాన్ని దాచటం కోసం అందులో సైన్సు పరమైన కారణాలు లేవంటారూ! "కెప్లర్‌ని కాకుండా గెలెలియోను శిక్షించడం ఎందుకు జరిగింది?" అంటూ లా పాయింటు తీస్తారూ! మానవత్వం వున్న వారికి ఈ సంశయాలు రావు. గెలెలియో చరిత్రను ముగిస్తూ 1946 లో నేను "విశ్వాన్వేషణ" లో వ్రాసిన వాక్యాలు తలచుకొంటే యిప్పటికీ ఒడలు గగుర్పొడుస్తుంది:

"గెలెలియో విషాదగాధను జ్ఞాపకం వుంచుకొనే దానికంటే మరచి పోవడం మంచిది. మతస్థులు రోమ్ పట్టణ వీధుల్లో బహిరంగంగా మంటలువేసి బ్రూనోను సజీవంగా తగల బెట్టారన్నా, హైపాటియా తత్వశాస్త్రం మతానికి విరుద్ధంగా నడిచిన మాత్రాన ఆమెను దిస మొలతో వూరేగించి, బజారులవెంట యీడ్చి, ముక్కలు ముక్కలుగా తరిగి, ఎముకలమీది మాంసంగోకి, ఇనుప చువ్వలకు గుచ్చి, మంటల్లో పేల్చారన్నా భరింప వచ్చునేమో

కాని – గెలెలియోను అను దినమూ, క్షణ క్షణమూ బాధించి, అంతటితో తృప్తి పడక గుడ్డివాడుగా, చెవిటి వాడుగా, రోగిష్టి వాడుగా, చిత్రవధచేసి చివరకు శవాన్నికూడా అవమానం చేశారంటే – అది మరచి పోవడమే ఉత్తమం".

దీన్నిబట్టి "మతం సైన్సును అణచి వేస్తుందనేది చారిత్రకాధారాలులేని భ్రమ" అని పచ్చి అబద్ధాలు ప్రేలే వారిని యేమనాలి? మిడి మిడి జ్ఞానంతో, శాస్త్రీయ పదజాలంతో మతాన్ని సమర్థించడం యీ రోజుల్లో ఒక ఫ్యాషనయింది. ఈ మిడ్డి మేలపు వర్గం లక్ష్యం క్షంతవ్యం కాదు.

ఇంక్విజిషన్ బలంగా వున్నచోట బలంగా అత్యాచారాలను చేసింది. సైన్సు నిర్ణయాలు మత సిద్ధాంతాలకు వ్యతిరేకమని భావించిన చోట మతం సైన్సునూ, సైంటిస్టుల్ని వుపేక్షించలేదు. అందువల్ల యెందరో ప్రతిభావంతులు తమ అభిప్రాయాల్ని అణచుకొని వుంటారు – సైంటిస్టులుగా పుట్టక ముందే చచ్చి వుంటారు! అయితే మతం బారుకీ శాస్త్రంపట్ల ప్రదర్శిస్తూ వచ్చిన క్రౌర్యాన్ని దాచడం కోసం ఆధునిక ఛాందసులు ఆయుర్వేదాలను, ధనుర్వేదాలను, అక్యు పంచర్లను మతం కనుక్కున్నదనీ, మతం నీడలోనే ఆర్యభటుడు, సుశ్రుతుడు, పతంజలి సైన్సును దర్శించారనీ స్తోత్ర పాఠాలు వల్లిస్తున్నారు. అది అశాస్త్రీయ-అచారిత్రక - పౌరాణిక తత్వానికీ, పలాయన తత్వానికీ చిహ్నం. మతి భ్రమతో క్వాంటం మెకానిక్స్ సరసన పారా సైకాలజీని కూర్చోబెడితే, అది సైన్సుగా మారిపోదు. క్వాంటం మెకానిక్సు మత సిద్ధాంతాలను బలపరుస్తున్నాయనే అబద్ధాన్ని ఎన్నిసార్లు

జపించినా, అది నిజంగా మారిపోదు. గడచిన అర్ధశతాబ్దంలో క్వాంటం సిద్ధాంతానికి సంబంధించి శాస్త్ర పరంగానూ, తత్వ శాస్త్ర పరంగానూ భిన్నవైఖరులు చర్చల్లో వచ్చినప్పటికీ, అందులో యేవొక్కటీ మతాన్ని సమర్థించలేదు. కణ సిద్ధాంతం, తరంగ సిద్ధాంతం, అనిశ్చిత సూత్రం, నియతివాదం, అన్నీ ఒక్కకోవకే చేరినాయి కాని – వాటిలో మత సిద్ధాంతాల ప్రమేయం లేదు. ఇందులో మత వాదులు సంబర పడవలసిందేమీ లేదు. భిన్నవాదాలకు చెందిన శాస్త్రజ్ఞులు ముఠాలుగా చీలిపోయి యుద్ధాలు చేసినదీ లేదు.

మతాల విషయం అలా కాదుకదా? శైవులూ – వైష్ణవులూ, కాథలిక్కులూ – ప్రొటెస్టెంట్లూ, షియాలూ – సున్నీలూ, ఇంకా ఇతర మతాల్లోని భిన్నభిన్న శాఖలవారూ ఒకే మత మూలానికి చెందిన వారయినప్పటికీ పరస్పరం పూచకోతలకూ, యుద్ధాలకూ తలపడడం ఏ మత సత్యాన్ని వుద్ధరించడానికి? ఆర్యులు అనార్యుల్నీ, సర్వ జనులు అన్య జనుల్నీ, ముస్లిములు కాఫిర్లనీ జంతువుల్లా వేటాడింది ఏ మానవతను వుద్ధరించడానికి? ప్రపంచంలో ఏ జాతికీ, ఏ మతానికీ, ఏ దేశానికీ, ఏ వర్గానికీ చెందిన వారైనప్పటికీ శాస్త్రజ్ఞుల మధ్య శాస్త్రీయ సత్యం విషయంలో వైషమ్యం యెందుకుండడంలేదు? శాస్త్రానికీ – మతానికీ మధ్య వున్న మౌలిక భేదాన్ని అర్థంచేసు కోడానికి ఈ ఒక్క విషయం చాలు. మతస్థులు అరిషడ్వర్గాల పేరుతో యేదో 'వేదాంతం' చెపుతారే, ఆ అరిషడ్వర్గాలే మతం సొత్తు. సత్యం దానికి అంటరాని వస్తువు. రాగ ద్వేషాలతో నిమిత్తం లేకుండా సత్యాన్వేషణకు వుపక్రమించే శాస్త్రానికీ – దానికీ పొత్తెలా కుదురుతుంది? శాస్త్రం

ధ్యేయం సత్యం. మతానికి ఆదిమానవుడి వికృత విశ్వాసంతోతప్ప సత్యంతో పని లేదు. అందువల్ల సైన్సును చూస్తే మతానికి భయం. ఆ భయం ద్వేషానికీ, శతృత్వానికీ దారి తీసింది. ఇదీ చరిత్ర. కాబట్టి సత్య పరిధిని పెంచుతూవున్న శాస్త్రం మీద మతం దాడి చేయలేదని వాదించ బూనడం చరిత్రకు తప్పుడు అర్థాన్ని చెప్పడానికే.

సహజీవనాన్నీ, సౌఖ్యాన్నీ దుర్లభం చేసే క్రౌర్యాన్నీ క్రోధాన్నీ, మదమాత్సర్యాలనూ, అసత్యాన్నీ, మోసాన్నీ, ద్వేషాన్నీ క్రమ పరిణామంలో మానవుడు వదలి వేసుకొంటూ వస్తున్నాడు. కరుణ, శాంతి, ప్రేమ, సత్యం, క్షమ మొదలయిన సుగుణాలను పెంచుకొంటూ వస్తున్నాడు. అయితే మానవ సామాజిక వారసత్వాలయిన కరుణ, ప్రేమ, శాంతి, క్షమ, సంయమనం వంటి మంచి లక్షణాలను యెవరో కొందరు మతస్థులు నోటబట్టినంత మాత్రాన అవి ఆయా మతాల సొత్తు కాదు. అవి యావన్మానవజాతి వారసత్వం. మతాల చరిత్రను మొత్తంగా చూచుకొంటే క్రౌర్యం, ద్వేషం, కక్ష, హింస, యుద్ధం మతాల ఆచరణ తత్వంగా రుజువవుతుంది. అసలు మతాలన్నీ ఆచరణ పేరుతో జరిగే అనుచరణ వాదాలే. వేదాలు, బైబిలు, కొరాను హింసాద్వేషాలకూ, క్రౌర్యానికీ ప్రతీకలు. అయితే యీ అమానుష రీతికి మతస్థులు అలవాటు పడ్డారు కాబట్టి సిగ్గుపడరు. పైగా సైన్సు మీద సవాళ్లు విసురుతారు: సైన్సు యాటంబాంబును తయారు చేయలేదా అని ప్రశ్నిస్తారు. ఈ ప్రశ్న వారి వివేక దారిద్ర్యానికి మచ్చుతునక. సైన్సు ప్రకృతి సత్యాలను కనుగొంటుంది. ఆ సత్యాల ఫలితాలను మనం ఆచరణలో పెడతాం.

అలా చేయడంలో మనం అర్థం చేసుకొన్న విలువల మీద ఆధార పడి చేస్తాం. విలువలుకూడా మానుషశాస్త్రం మీద, మనో విజ్ఞాన శాస్త్రం మీద ఆధారపడి నిర్ణయమైతే, శాస్త్రఫలితాలను దుర్విని యోగం చేయడం జరగదు. సాంకేతిక విజ్ఞానాన్ని అమానుష ప్రక్రియలకు వుపయోగించడం జరగదు. కానీ, మన విలువల వార సత్వం కూడా యిప్పటి దాకా మతాలనుంచి పొందిందే.

మతం నిర్ణయించిన విలువలకు మనిషి కేంద్రం కాదు. ఆ విలువలు శాస్త్రీయమైనవి కావు. దైవం కేంద్రంగా - జాతి, మత, విద్వేషాలకు నిలయమైన మత సమాజాల్లో అవి రూపొందినై. వాటివాసనలు పోని జాతి - మత - వర్గ రాజకీయాలలో మనం మునిగి వుండడం వల్లనే సైన్సు సాధించిన విజయాలను మానవ సంక్షేమానికి కాక మానవ వినాశానికి ప్రయోగించడానికి ఉద్యుక్తు లమవుతున్నాము. అయితే మానవత అంటే అర్థమేమిటో కొంతగా ఆధునిక శాస్త్రీయత మనకు వివరించింది! అది కొంచెంగానైనా ఆధునిక సమాజంలో జీర్ణించి వుండబట్టే యింత వరకు మానవ సమాజం సర్వనాశనం కాలేదు. ఈనాటి విధ్వంసక ఆయుధ సంపత్తి మతోన్మాదుల చేతుల్లోనే వుండి వుంటే, ఆ పని యెన్నడో జరిగి వుండేది. మతస్థులు చేయగల విధ్వంసాన్ని మతస్థులుకానివారు చేయలేరు. ఎందుకంటే మతానిది ఉన్మాదస్థాయి. అది చచ్చి పోతున్న పాశవికతకు మాత్రమే ప్రాణం పోయగలదు.

శాస్త్రజ్ఞులు కొందరు మతస్థులుగానే నిలిచి పోవడంలో విశేషం లేదు. మత సమాజంలో పుట్టి, మత సంస్కారంలో పెరి గినవారు శాస్త్రజ్ఞులయినతర్వాత మతాన్ని విడిచి పెట్టకపోతే

దాన్ని వారి బలహీనతగా గుర్తించడమన్నది మనస్తత్వ శాస్త్రం చెప్పే వి షయమే. హేతువంతమయిన స్థయిర్యం కలవారే మత సంస్కారపాశాలు తెగ్గించుకోగలరు క్రైస్తవ సమాజంలో యితర మతాలకు ఆకర్షించబడే వారెందరుంటారు? అలానే మిగతా మతాల విషయం కూడా పరిశీలిస్తే మత సంస్కార వారసత్వం వల్ల మాత్రమే మతావశేషాలు కొంతమంది విజ్ఞానుల్లో కూడా మిగులు తున్నాయని అర్థమవుతుంది.

దైవమూ, మతమూ యేనాడూ, యే శాస్త్రజ్ఞుడికీ శాస్త్ర విషయాలు నేర్పలేదు. ప్రాచీన అణు సిద్ధాంతులు డెమోక్రిటిస్, ల్యూకెట్రియస్ — విశ్వపరిణామవాది అనాగ్జగోరస్ — మొదటి జీవ పరిణామవాది లామార్క్ — ఆధునిక మనస్తత్వ శాస్త్ర స్థాపకుడు ఫ్రాయిడ్ నాస్తికులే. ఇంక్విజిషన్ లేకుండా వున్నట్లయితే కోపర్నికస్, కెప్లర్, న్యూటనుల మత విశ్వాసాలు కూడా నిజాయితీ కలవేనని అనుకోడానికి వీలుండేదే. కానీ, ఇంక్విజిషన్ క్రౌర్యా నికి యెవ్వరైనా భయపడే అవకాశం వుంది. కెప్లర్‌కి మహాభక్తుడని బిరుద ప్రదానం చేస్తున్నారు జ్యేష్ఠ. అలాంటి మహాభక్తుడికి కండ్లు నెత్తిపైకి వచ్చినందు వల్లనే నక్షత్రాలను పరిశీలిస్తు న్నాడనీ, దానికి కారణం అతని తల్లి మంత్రకత్తె (Witch) కావ డమేననీ, ఆమెను శిక్షిస్తే కెప్లర్ రోగం కుదురుతుందనీ కెప్లర్ తల్లిని విచారణకు పెట్టారు అంతకంటె మహాభక్తులైన మతస్థులు. జ్యేష్ఠగారు చదివిన చరిత్రలో ఇది కన్పింపలేదా? అంతేకాక గెలెలియోకు యెదురైన సంఘటనల్లో యే ఒక్కటి యెదురైనా న్యూటన్ గ్రంథమే వ్రాసేవాడు కాదు; అంతటితోనే ఆయన అధ్యా యం ముగిసేది. ఆ మాటే అంటాడు బెట్రాండ్ రస్సెల్. దీన్ని బట్టి

శాస్త్రజ్ఞుల భక్తికి మూలాన్ని వారి జ్ఞానంలో కాక భయంలో, పిరికితనంలో చూడవచ్చు. అందువల్ల వారు మత విరుద్ధమైన శాస్త్రీయ సత్యాలను కనుగొంటూనే మత విశ్వాసాన్ని నటించి వుండాలి. ఎందుకంటే ఎదురు తిరిగిన బ్రూనోను నడిబజారులో కొరతవేసి సజీవంగా తగల బెట్టారు మతస్థులు. ఒత్తిడివల్ల తన సిద్ధాంతాన్ని ఉపసంహరించుకొన్న గెలెలియోను ప్రాణాలతో ఖైదులో కుక్కకుండా వదల్లేక పోయారు. అంది అందనట్లు సిద్ధాంతాలు చెపుతూవచ్చిన న్యూటన్ ప్రభృతుల విషయం వారు తీవ్రంగా పట్టించుకోలేదు. జరిగిన చరిత్రకు అదే అర్థం:

ఆ యా శాస్త్రజ్ఞులు భక్తి ప్రభావం వల్ల ఆ యా సత్యాలను కనుగొంటే, యీతంతులన్నీ యెందుకు? సత్యమంతా యే ఒక్కడికో ఉద్బుద్ధమై వుండవచ్చు కదా? కోపర్నికస్ తర్వాత కెప్లరెందుకు? "స్వయంగా చర్చి వుద్యోగి"(!) అయిన కోపర్నికస్‌కే కెప్లర్ సూత్రాలు కూడా ఉద్బుద్ధమై (reveal) వుండవచ్చు కదా? న్యూటనుకు ముందు గెలెలియో ఎందుకు? అంత శాస్త్రజ్ఞానం మతస్థుడు కాని గెలెలియోకెలా అబ్బింది? అయిన్‌స్టయిన్ శాస్త్రజ్ఞానం భక్తుడైన న్యూటనుకెందుకు లభించలేదు? దేవాలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో పెడబొబ్బలు పెట్టే పురోహితుల్ని శాస్త్రజ్ఞానం యెందుకు కరుణించలేదు? కాబట్టి మతనమ్మకం వల్ల సైన్సు వృద్ధి చెందిందనే అబద్ధం బహు దొడ్డది. ఒక సైంటిస్టుకు మత నమ్మకం వుంటే, అది సైన్సు ఫలితం కాదు. అది అతని మత సంస్కార ఫలితం. సైన్సు వరకే అతను ప్రమాణం కాని, మత విశ్వాసానికి అతను ప్రమాణం కాదు. స్పెషలైజేషన్ పెరిగిపోతున్న యీ రోజుల్లో సైన్సులో, ఒక శాఖలో, ఒకానొక ఉపశాఖలో నిష్ణాతుడైన

వ్యక్తి ఆ ఉపశాఖలోనే ప్రమాణం కాకుండా పోయే అవకాశం వుంది. ఇక మతానికెలా ప్రమాణం కాగలడు? ఇంతెందుకు? హిందూమతాన్ని సమర్ధించుకోడానికి "క్రైస్తవ" సైన్సుని అరువు తెచ్చుకొనే "మేధావులు" ఒక శాస్త్రజ్ఞుడి క్రైస్తవాన్ని ప్రమాణంగా తీసుకొని క్రైస్తవులు కాగలరా? కాబట్టి "అయిన్‌స్టయిన్ ఇలా చెప్పాడు, హైజెంబర్గు అలా చెప్పాడు" అంటూ అమరకోశం లోని పేర్లు అప్పగించినట్లుగా శాస్త్రజ్ఞుల పేర్లు అప్పగించడం వల్ల శాస్త్రానికీ – మతానికీ చుట్టరికం కలవదు.

అంతేకాదు, డాక్టర్ని చట్టం గురించీ, లాయర్ని వైద్యం గురించీ అడిగితే యేమి ప్రయోజనం? అందుచేత "స్వర్గ నరక పితృ లోకాలు ఎంతెంత దూరంలో వున్నాయి?" అని ఒక ఖగోళ శాస్త్రజ్ఞుణ్ని అడిగితే అది సరయిన ప్రశ్న అవుతుంది – "ఈ భౌతిక ప్రకృతినంతా యెవరు సృష్టించారు?" అని అయిన్‌స్టయిన్‌నో, ఫ్రెడ్ హోయల్‌నో, లేక వారి స్థాయిలోని మరొకరినో అడిగితే అది సరయిన ప్రశ్న అవుతుంది. "జీవ జాలాన్ని ఎవరు, ఎప్పుడు, ఎలా సృష్టించారు?" అని ఏ ఒపేరిన్‌నో, హాల్డెన్‌నో, ఒక ఆ స్థాయిలోని మరొకరినో అడిగితే అది సరయిన ప్రశ్న అవుతుంది. రోజూ కలలో కన్పించే ఆంజనేయుడినీ, అందాలరాశినీ గురించి ఫ్రాయిడ్‌నో, ఎరిక్ ఫ్రామ్‌నో, మరొక మనోవిజ్ఞానశాస్త్రవేత్తనో అడిగితే అది సరయిన ప్రశ్న అవుతుంది. అంతేకాని, "దేవుడిని గురించి మీ అభిప్రాయమేమిటి?" అని అయిన్‌స్టయిన్‌ని అడిగితే యేమి లాభం?

అయినా ఒక యూదుపండితుడు 1929 ఏప్రిల్ లో అయిన్‌స్టయిన్‌తో ఆ విషయం మీద వాగ్వివాదానికి దిగాడు. దానికి

సమాధానంగా అయిన్ స్టయిన్ "మనుషుల భవితవ్యాలలో, కార్య కలాపాలలో ఆసక్తి చూపే దేవుణ్ణి కాక స్పినోజాగారి దేవుణ్ణి నేను నమ్ముతా" నన్నాడు. (I believe in Spinoza's God.... not in a God who concerns himself about the fates and actions of human beings.) మరి స్పినోజాగారి దేవుడెవరు? స్పినోజా దేవుడు ప్రకృతే. దానికి కర్త లేడు. ఆత్మసారం లేదు. అన్యంగా మరొకటి లేదు. ప్రకృతి అనేది అనంత ప్రదేశంలోవుండే శాశ్వత ద్రవ్యం. అది స్వయం కారణం. దాన్నే స్వయం కారణం (causa sui) అనేవాడు స్పినోజా (1632 – 77). ఆయన సమకాలికు లంతా ఆయన్ని నాస్తికుడని ఆడిపోసుకున్నారు. ప్రిన్స్ ఆఫ్ ఏథీస్ట్స్ అని బిరుదిచ్చారు. ఆయన దేవుణ్ణి మతస్థులంగీకరిస్తారా? అయినప్పుడు అయిన్ స్టయిన్ దేవుణ్ణి గురించి యింకా వూద రెందుకు? అయిన్ స్టయిన్ మతస్థుడయినట్లుగా కోట్ చేయడ మెందుకు?

నిజానికి అయిన్ స్టయిన్ మతస్థుడు కాదు. ఆయన మానవ వాది. విశ్వమానవ వాది. ప్రకృతి యొక్క అమేయత్వాన్ని వూహించుకొని ఆయన అప్పుడప్పుడు విస్తుపోతుంటాడు. ఈస్తటిక్ ప్లెజర్‌తో అందమైన కవితోక్తులు గానం చేస్తాడు. అది శాస్త్రమూ కాదు, మతమూ కాదు. ఆశ్చర్యమే ఆయన అంతర్ముఖత్వానికి కథావస్తువు తప్ప – మతం కాదు. అప్పటి ఆయన మాటలకు అర్థం బజారు నిఘంటువు అర్థం కాదు. అటువంటివారి రిలాక్సేషన్‌ని దుర్వ్యాఖ్యానాలతో గందరగోళ పరచడంలో అర్థం లేదు.

అయిన్ స్టయిన్ మాటలలో దేవుడు, మతం అనేవి వున్నందుకు ఉబ్బి తబ్బిబ్బయి ఆయన్ని కౌగిలించుకోడానికి

మతస్థులీనాడు తహతహలాడు తున్నారు. అంటే సైన్సును భ్రష్టం చేయడానికి మతం తిరిగి దాన్ని అండజేసుకోవాలను కొంటున్నది. బుద్ధుణ్ణి భ్రష్టుపట్టించడానికి హిందువులు బుద్ధ పురాణాలు వ్రాయ లేదా? ఆయన్ని విష్ణువుయొక్క అవతార మూర్తిగా మార్చలేదా? అలానే చేద్దామని వారి అసంకల్పిత సంకల్పం.

అయిన్ స్టయిన్ కాస్మిక్ రిలిజియస్ ఎక్స్‌పీరియన్స్ (విశ్వ మతానుభూతి) అనే మాట వాడింది విశ్వంలోని సమరస భావా నికీ, విశ్వ మానవ సమరస భావానికీ తప్ప – మతానికి బదులుగా కాదు. అలాగే జూలియన్ హక్స్‌లే మతమనేది కావాలన్నాడంటే ఉత్సాహభరితమైన, ఉద్వేగప్రధానమైన మానవతాభావం, మానవవాదం కావాలన్నాడని అర్థం చేసుకోవాలి. హక్స్‌లే దేవుణ్ణీ, మతాన్నీ, మత సూత్రాలనీ తుక్కుతుక్కుగా విమర్శించిన ఘట్టాల కోసం ఆయన గ్రంధాలన్నీ చూడవచ్చు. అందువల్ల శాస్త్రజ్ఞు లెవరైనా మత పరంగానో, దేవుడి పరంగానో కొన్ని మాటలను వాడివుంటే – సామన్యార్థకంలో ఆ పని చేయలేదని గమనించాలి. కొన్నికొన్ని భావాలను ప్రకటించడంలో వారిదొక వినూత్న పద్ధతి అని గమనించాలి. ఎవరైనా మతస్థులో, యితర విలేఖరులో శాస్త్రజ్ఞుల్ని యిరుకులో పెట్టడానికో, తెలుసుకుందామనే ఆసక్తి తోనో వారికి సంబంధించని ప్రశ్నలు వేస్తారు. అందుమీద వారు ఏవో అభిప్రాయాలను వెల్లడిస్తే, వాటిని సిద్ధాంతాలుగా భ్రమించరాదు.

అందువల్ల శాస్త్రజ్ఞులు మతమనేది మతం కాదు; దేవుడనేది దేవుడు కాదు. అందునా అయిన్ స్టయిన్ దేవుడు భౌతిక వాస్తవికత (Physical reality) కి మరొక పేరు. ఆయన సన్ని

హిత సహచరుడు, సహరచయిత (Evolution of Physics) లియోపాల్డ్ ఇన్‌ఫెల్డ్ ఇలా అంటాడు:

"The sense of materiality of the outside world is so powerful in Einstein that it frequently falls into its opposite. When Einstein speaks of God, he means the intrinsic relationships and logical simplicity of the laws of nature. I would call it a materialistic approach to God."

అంటే "బాహ్య ప్రకృతిలోని పదార్థత (భౌతికత)ను గురించిన భావం అయిన్‌స్టయిన్‌లో చాలా బలంగా వుంది. అందువల్ల తరచు అది దాని వ్యతిరేక దిశగా వెల్లడవుతుంది. అయిన్‌స్టయిన్ దేవుణ్ణిగురించి మాట్లాడుతున్నాడంటే ప్రకృతి నియమాలలోని అంతర్గత సంబంధాలను, తార్కిక సరళతను గురించి మాట్లాడుతున్నాడని అర్థం. దాన్ని నేను దైవభావం పట్ల భౌతిక వాద వైఖరి అంటాను" అనిభావం.

ఇది ఆస్తికత కాదు, మతం కాదు. ఇందులో దేవుడు లేడు. మనతో నిమిత్తం లేకుండానే యీ విశాల విశ్వం ఉన్నదనీ, దీన్ని అర్థం చేసుకోడానికి శాస్త్రజ్ఞులు మతస్థులమార్గం కంటె కష్టతరమయిన మార్గాన ప్రయాణం చేస్తుంటారనీ, అయితే శాస్త్రజ్ఞులది నమ్మకమయిన బాట అనీ, మతస్థులది గమ్యంచేర్చే బాట కాదనీ అయిన్‌స్టయిన్ చెప్పాడు. "మనిషికి కళ్లు సైన్సు, కాళ్లు మతం" అని ఆయన అన్నాడా? ఎక్కడన్నాడు? ఎప్పుడన్నాడు? ఆయన అలా అనలేదండీ! ఎలా అన్నాడో మరొకచోట చూద్దాం. అలానే అన్నాడనుకున్నా దాని బాహ్యార్థ మేమిటి? - మతం తీసుకవెళ్లే

గుడ్డి మార్గాన కాక, సైన్సు చూపే వివేక మార్గాన నడవమని దాని అర్థం. ఇందులో మతాన్ని సైన్సుతో యీక్వేట్ చేయడం జరగలేదని గమనించాలి. మతానిది గుడ్డిదారి అని ఆ కొటేషన్ స్పష్టంగా చెపుతుంది. మతానిది సైన్సు చూపే జ్ఞాన మార్గం కాదు. దాని మార్గం సంప్రదాయగాడి, కేవలం గొర్రెదాటు వ్యవహారం, అందువల్ల సైన్సు హేతువాదానికి పదును పెట్టి నాస్తికత్వానికి దారి తీస్తుంది. మతం మనిషిని అనుసరణలో అదిమి పెడుతుంది. అది మౌఢ్యానికి పునాదులు వేయడమవుతుంది. కాబట్టి మతం సైన్సుకు అనివార్యంగా వ్యతిరేకం. అంటే 1) సైన్సు —> హేతువాదం —> నాస్తికత్వం. 2) మతం → అనుసరణ → ఆస్తిక మౌఢ్యం. కాబట్టి సైన్సు, మతం బొత్తిగా సుహృద్భావ సంబంధం లేని అంశాలు.

అయిన్‌స్టయిన్ మత శబ్దం వాడినమాట నిజమే. ఆయన మతం మతస్థుల ధర్మోపన్యాసాల్లో వుండే మతం కాదు. ప్రకృతి లోని సామరస్యత (Harmony), శ్రావ్యత (Musicality) అనే వాటినే ఆయన విశ్వమతం (Cosmic religion) అన్నాడు. నిజానికి ఆయనమతం మతం కాదు. ఆయన మతశబ్దాన్ని పదే పదే వాడడంపట్ల ఆయన మిత్రుడు మారిస్ సొలోవిన్ అభ్యంతరం చెప్పినప్పుడు ఆయన యిలా విశదం చేశాడు:

I can understand your dislike for the term 'religion' in relation to the emotional and psychological attitude so apparent in Spinoza. But I have no better expression to denote *the conviction of the rationality of the reality and its accessibility to the human mind.* Without this conviction science degenrates into soulless empiricism.

I do not care if the clerics capitalise on this. There is no remedy against such capitalisation in any case.

వాస్తవికత హేతుబద్ధమనీ, అది మనిషి మనస్సుకు అందుతున్నదనీ, ఆ నమ్మకాన్ని తాను మతమంటున్నాననీ, ఆ వాస్తవాన్ని గ్రహించకపోతే సైన్సు కేవలం సారంలేని ఆచరణవాదం (సాంకేతిక విజ్ఞాన వాదం) గా దిగజారిపోతుందనీ, తన యీ అభిప్రాయాన్ని మతస్థులు ప్రచారం కోసం వుపయోగించు కొంటే తాను లక్ష్యపెట్టననీ, అయితే గత్యంతరం లేకనే తానాపదాన్ని వాడుతున్నాననీ, తన అభిప్రాయాన్ని చెప్పడానికి అంత కంటె మంచిమాట దొరకలేదనీ అయిన్ స్టయిన్ అన్నాడు. ఆయన భావనలో దీక్ష వుంది. ప్రకృతిని తెలుసుకోగలమన్న నమ్మికను, ఆత్మ విశ్వాసాన్ని ఆయన ప్రధానాంశంగా పరిగణిస్తున్నాడు. ఆ నమ్మిక లేకుంటే సత్యాన్వేషణ, శాస్త్ర పరిశోధన లేవు. ఆ నమ్మికనే ఆయన మత మంటున్నాడు. అయిన్ స్టయిన్ మత భావనలో రసలుబ్ధత, ప్రకృతిని గురించిన అద్భుత భావన వున్నాయి. మతస్థుల మతం ఏనాడూ అది కాదు.

"వాస్తవికత అంతా భౌతికమే" అని గుర్తించిన అయిన్ స్టయిన్ మరొక సందర్భంలో దేవుణ్ణిగురించి యిలా అన్నాడు; "ప్రాణుల్ని రక్షిస్తూ, శిక్షిస్తూ కూర్చునే దేవుణ్ణి గురించి నేను వూహించలేను. భౌతికంగా మరణించిన తర్వాత ఇంకా మిగిలి వుండే వ్యక్తిని (ఆత్మను) గురించి కూడా నేను వూహించను, వూహించలేను" అన్నాడు. (I cannot conceive of a god who rewards and punishes his creatures. Neither can I, nor would I, want to conceive of an individual that

survives his physical death. ) అంటే జగద్రక్షకుణ్ణీ, శాశ్వ తాత్మనీ అయిన్ స్టయిన్ తిరస్కరించాడనే అర్థం. దేవుడనే శబ్దాన్ని వుపయోగించడం తప్ప, అది నిష్ప్రయోజనమైన భావంగా తప్ప ఆయన భావించలేదు. అంటే మతస్థుల దైవ భావం నిరర్థకమన్న మాట. నిష్ప్రయోజనం, నిరర్థకం అయిన వూహ కోసం ప్రార్థనాదికాలు, ఆరాధనాదికాలు చేయడం వ్యర్థం కాబట్టే ఆయన యెన్నడూ ప్రార్థనలు చేయలేదు.

ఇలా దేవుణ్ణీ, ఆత్మనూ యెగరగొట్టిన తర్వాత మతాన్ని గురించి కూడా అయిన్ స్టయిన్ స్పష్టం చేస్తాడు: మతస్తుడి మత మౌఢ్యానికీ, శాస్త్రజ్ఞుడి తాదాత్మ్య భావానికీ తేడా చెపుతాడు: "విశ్వాన్ని ఆవరించివున్న కార్యకారణత శాస్త్రజ్ఞుడికి తెలుసు. గతంలాగే భవిష్యత్తు కూడా ప్రతి అముష్యం అతని దృష్టిలో అవసరం, నియతం కూడా. నీతి విషయంలో దైవిక మనేది యేమీలేదు. అది కేవలం మానవికం, మానవ వ్యవహారం. ప్రకృతి నియమంలోని సామరస్యత పట్ల సంభ్రమాశ్చర్యాల రూపంలో అతని మత భావన వుంటుంది. ఈ భావమే అతని జీవితానికీ, కృషికీ మార్గదర్శక సూత్రం. ఇదే అతన్ని స్వార్థ కాంక్ష శృంఖలాల్లో బద్ధుడు కాకుండా కాపాడుతుంది" అంటాడు.

(The scientist is possessed by the sense of universal causation. The future to him is every whit as necessary and determined as the past, There is nothing divine about morality; it is a purely human affair. His religious feeling takes the form of a rapturous amazement at the harmony of the natural law. This feeling is the guiding principle

of his life and work in so far as he succeeds in keeping himself form the shackles of selfish desire,)

ఇది మతం కాదు - వైజ్ఞానిక మానవ వాదం. మతం తన సూక్తుల ముత్యాలను యెక్కడయినా దాస్తే, ఒక్కొక్క ముత్యం చుట్టూ కోటి విష నాగులను కాపలా పెట్టింది. అందువల్ల 'మత ముత్యాలను' మానవ వాదంతో పోల్చడం సరికాదు.

విశ్వం అనంత మయినది. దాన్ని గురించి మనిషి అనంతంగా తెలుసుకొంటూ వుంటాడు. అయితే అతని జ్ఞానం ఎప్పుడూ పరిమిత విశ్వానికి మాత్రమే పరిమితమై వుంటుంది. విశ్వంలో భాగమైన మనిషి ఆ విశ్వాన్ని అవగాహన చేసుకోవడం అయిన్ స్టయిన్‌ని అశ్చర్యంలో ముంచెత్తింది. అందుకే The most incomprehensible thing about the world is that it is comprehensible అన్నాడు. ఈవాక్యమే ఆయన మతమనే దానికి సరయిన అర్థం. అది మతం కాదు. అందులో దేవుడు లేడు. అది అద్భుత భావానుభూతి మాత్రమే. అదొక రసాత్మక సౌందర్యాత్మక భావం. మతం మీదనో, దేవుడి మీదనో ఆధారపడితే విశ్వం అర్థమవుతుందని అయిన్ స్టయిన్ భావంకాదు. ఆ భావాను భూతితో సైన్సు ముందుకు నడిస్తే అది క్రమంగా అవగతమవు తుందని ఆయన భావం. ఆ అందుబాటు (accessifbility) కూడా ఒక క్రమం.

జీవితాన్ని మొదటినుంచీ హేతువాదం ఉల్లంఘిస్తుం దంటారొక చోట జ్యేష్ఠ నియమ బద్ధతనీ, హేతువాదాన్నీ ఉల్లంఘించగల చోటు ప్రకృతిలో నభూతో నభవిష్యతి. అంత టితో ఆగక వారు తమ వాదానికి కొద్దిగా మసాలా కలుపుతారు.

'మతంలో పేరుకొన్న మూఢాచారాన్ని' తామూ ఖండిస్తామంటారు. ఇలా అనడం యీనాటి మతస్థులకొక ఫ్యాషనైంది. కానీ వారు దైవాన్నీ, ఆత్మనీ, పరలోకాలనీ, మతాన్నీ మూఢవిశ్వాసాలుగా అంగీకరించలేరు. అలాగే బాబాలూ, అమ్మలూ, పుట్టకొక్కుల్లా పుట్టుకొస్తున్నారనడం కొత్త ఆస్తిక ఫ్యాషన్. సైన్సులోకి అడుగు పెట్టి పారా సైకాలజీ సైన్సుగా రుజువైందంటూ ప్రచారం సాగించేది కూడా ఈ ఆస్తిక శిఖామణులే. ఇదొక పారడాక్స్. పారా సైకాలజీ సైన్సుకాదు. అది సూడో సైన్సు. దానికి 100 సంవత్సరాల చరిత్ర వుంది. వెరిఫికేషన్‌లో రుజువుకాగల ఒక్క యెక్స్పెరిమెంటును ఈ కాలంలో అది చూపలేక పోయింది. ఈనాడు సైన్సు గ్రంథాల సంఖ్య కంటే 'సై' (PSI) గ్రంథాల సంఖ్యే ఎక్కువ. అవి దయ్యాల కథలూ - భూతాల కథలూ కాబట్టి, వాటిని చదివేవారూ యెక్కువే.

సంభవా సంభవాలను వివేచించలేని వారికి ఏది శాస్త్రమో, ఏదికాదో - ఏది మతమో, ఏదికాదో తెలియదు. శాస్త్రానికీ - సాంకేతిక విజ్ఞానానికీ, తత్వశాస్త్రానికీ - మతానికీ తేడా తెలియని వారికి ఆధునిక విజ్ఞాన శాస్త్రజ్ఞుల తాత్విక భావాలు మతంలాగే కన్పిస్తాయి. అందువల్ల వారు మతం బురదను శాస్త్రానికీ, తత్వానికీ, అన్నింటికీ పులమడానికి ప్రయత్నిస్తారు.

శాస్త్రజ్ఞానం పరంగా ఆలోచిస్తే, దేవుడనేది నిజంగా మన తత్వశాస్త్రజ్ఞుల సబ్జక్టు. ఆత్మ అనేది జీవశాస్త్రజ్ఞుల సబ్జక్టు. ఈ రెండు తరహాల శాస్త్ర విభాగాల్లోనూ ఆస్తికుల సంఖ్య మరీ తక్కువ.

మతమనేది పురావస్తు తత్వజ్ఞులూ, మానుష శాస్త్రజ్ఞులూ తేల్చ వలసిన విషయం. మనిషి ఆటవికదశ నుంచి మారేకాలదీ

మతమూ మారుతూ వచ్చింది. అయితే మారటానికి నిరాకరిస్తూ, మార్పును నిరోధిస్తూ, మారకతప్పని స్థితిలో మారుతూ వచ్చింది. కానీ మారవలసినంతగా, మారవలసిన రీతిగా ఎన్నడూ మారలేదు. అదే మతంలోని 'విశిష్టత'.

భౌతిక విజ్ఞాన శాస్త్రానిది సృష్టి ఆరంభ సమస్య. సృష్టి జరిగిందని కానీ, వినాశమవుతుందని కానీ, భౌతిక విజ్ఞానం అంగీకరించదు. కాబట్టి భౌతిక విజ్ఞానం జగన్నాటకంలో సృష్టికర్త పాత్రను రద్దు చేసింది.

జీవశాస్త్రం జీవ పరిణామాన్నీ, మనస్తత్వ శాస్త్రం మానసిక ప్రవృత్తినీ ప్రకృతి పరిణామంలో భాగాలుగా వివరించడంవల్ల జీవుడు, దేవుడు యెగిరి పోయినై.

ఉన్నది ప్రకృతే. అది అవ్యయం (Inexhaustible). అది మధ్యాంతరహితం. ఆ మాట అయిన్‌స్టయినూ అన్నాడు. ఈ వాస్తవాన్ని హేతువాదులూ, భౌతిక వాదులూ, నాస్తికులూ అంగీకరిస్తారు. ఇదే సైన్సుకూ - నాస్తిక వాదానికీ సంబంధం. ఈ వాస్తవాన్ని అంగీకరిస్తే, మతవాదులకొంప మునిగిపోతుంది. కార్లు, రైళ్లు, విమానాలు, రేడియో లాంటి వాటి వరకైతే, మతం సైన్సును ఆమోదిస్తుంది. పరతత్వం వున్నదని అంగీకరిస్తే సైన్సు పోతుంది. మతం నిలుస్తుంది. కాని, సైన్సు పరతత్వానికి సంబంధించినది కాదు. లేని పరతత్వాన్ని అది ముట్టుకోదు. అందుకనే సైన్సు - మతం అనేవి విరుద్ధ శక్తులు. వాటి దిశలు వేరు. వాటి రెంటి మధ్య సమన్వయం లేదు - సింథెసిస్ లేదు.

సైన్సు ప్రకృతిని గురించి చెపుతుంది. అంటే దేవుణ్ణి గురించి చెప్పదనే అర్థం. ఆ మేరకు అది ఆస్తికతతో సంబంధంలేని

విషయం. అంటే అది నాస్తిక మార్గమే. సత్యశోధనే శాస్త్రమార్గం. ప్రకృతి సత్యాన్ని జీవన తత్వానికి బాసటగా ఆమోదించే నాస్తికుడికి శాస్త్రం చాలా సన్నిహితం.

కానీ, మతం దేవుణ్ణిగురించి చెపుతుంది. ప్రకృతితో సంబంధం లేని, ప్రకృతికి అన్యమైన, అతీతమైన విషయాలను గురించి చెపుతుంది. అంటే అది శాస్త్రానికి సంబంధం లేనిది మాత్రమే కాదు - విరుద్ధమైనది అని కూడా అర్థం. అంతా దేవుడిమాయ అనే మతానికి సైన్సు గొడవ యెందుకండీ!

ఇప్పుడు 20 వ శతాబ్దం చివరి భాగంలో అమెరికా మతస్థుల సంగతి చూస్తున్నాం కదా? అక్కడ ఫండమెంటలిస్టులు, ఆదమిస్టులు యిప్పటికీ జీవపరిణామ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తున్నారు. కళాశాలల్లో దాని బోధనకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడుపుతున్నారు. చట్టాలు చేయిస్తున్నారు. కోర్టుల కెక్కుతున్నారు. అరబ్ దేశాలలో నేరుగా ప్రభుత్వాలే కళాశాలల్లో పరిణామ సిద్ధాంత బోధన పనికిరాదంటూ ఫర్మానాలు జారీ చేస్తున్నాయి. అదేనటండీ మతం సైన్సుకు సహాయం చేయడం? వాక్సినేషన్ ద్వారా స్ఫోటకాన్ని దేశదేశాలనుంచి పారద్రోలిన తర్వాత కూడా భారతదేశంలోని మతజాతీయ వాదులు వాక్సినేషనుకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు. అదేనా మతం శాస్త్రానికి సహాయం చేయడం?

నాస్తికత్వం ఈ లోకానికి సంబంధించింది. సైన్సు కూడా అంతే, వాటి రెంటికీ బంధుత్వం వుంది. మతం పరలోకానికి సంబంధించింది. దానిది మానవేతర భాష. సైన్సుకు దానిభాష

అర్థం కాదు. అందువల్ల ఆ కర్త్వానికీ, శాస్త్రానికీ అనుకూల సంబంధం లేదు, ఉండడానికి వీలులేదు.

సైన్సు తటస్థం అంటే అర్థం దేవుడు, మతం విషయంలో కూడా తటస్థం అని అర్థం కాదు. మానవ ప్రయత్న మంటేనే 'దైవ సంకల్పానికి' విరుద్ధమని అర్థం. పరిశోధన అంటేనే, మత సూత్రా లకు భిన్నం అని అర్థం. కోస్లర్ "నందామయా గురుడ నందా మయా" అంటే "ఆనంద దేవికి నందామయా" అని జ్యేష్ఠ వంత పాడితే శాస్త్రం - మతం ఒకదానితో ఒకటి అతుక్కోవు.

## అనుబంధం

ఇంక్విజిషన్ గెలెలియో మీద చెప్పిన తీర్పు: ఇంగ్లీషు పాఠం.

Whereas you, Galileo, son of the late Vincenzio Galilei, of Florence, aged 70 years, were denounced in 1615, to this Holy Office, for holding as true a false doctrine taught by many, namely, that the sun is immovable in the centre of the world, and that the earth moves, and also with a diurnal motion; also, for having pupils whom you instructed in the same opinions; also, for maintaining a correspondence on the same with some German mathematicians; also for publishing certain letters on the sunspots, in which you developed the same doctrine as ture; also for answering the objections which were continually produced from the Holy Scriptures, by gloz ing the said Scriptures according to your own meaning; and whereas thereupon was produced the copy of a writ ing, in form of a letter, professedly written by you to a person formerly your pupil, in which, following the hypothesis of Copernicus, you include several propositions contrary to the true sense and authority of the Holy

Scriptures; therefore (this Holy Tribunal benig desirous of providing aginst the disorder and mischief which were thence proceeding and increasing to the detriment of the Holy Faith) by the desire of his Holiness and of the Most Eminent Lords Cardinals of this supreme and universal Inquisition, the two propositions of the stability of the sun, and the motion of the earth, were qualified by the Theological Qualifiers as follows:

1. The proposition that the sun is in the centre of the world and immovable from its place is absurd, philosophically false, and formally heretical; because it is expressly contrary to the Holy Scriptures.
2. The proposition that the earth is not the centre of the world, nor immovable, but that it moves, and also with a diurnal action, is also absurd, philosophically false, and, theologically considered, at least erroneous in faith.

But whereas, being pleased at the time to deal mildly with you, it was decreed in the Holy Congregation, held before his Holiness on the twenty - fifth day of February 1616,that his Eminence the Lord Cardinal Bellarmine should enjoin you to give up altogether the said false doctrine; and if you should refuse, that you should be ordered by the Commissary of the Holy Office to relinquish it, not to teach it to others, nor to defend it; and in default of acquiescence, that you should be imprisoned; and whereas in execution of this decree, on tha following day, at the Palace, in the presence of his Eminence the said Lord Cardinal Bellarmine, after you had been mildly admonished by the said Lord Cardinal, you were commanded by the Commissary of the Holy Office, before a notary and witnesses, to relinquish altogether the said false opinion, and, in future, neither to defend nor teach

it in any manner, neither verbally nor in writing, and upon your promising obedience you were dismissed.

And, in order that so pernicious a doctrine might be altogether rooted out, not insinuate itself further to the heavy detriment of the Catholic truth, a decree emanated from the Holy Congregation of the Index prohiting the books which t eat of this doctrine, declaring it false, and altogether contrary to the Holy and Divine Scripture.

And whereas a book has since appeared published at Florence last year, the title of which showed that you were the author, which title is *The Dialogue of Galileo Galilei, on the two principal Systems of the Wo-ld — the Ptolemaic and Copernican*; and whereas the Holy Congregation has heard that, in consequence of printing the said book, the false opinion of the earth's motion and stability of the sun is daily gaining ground, the said book has been taken into careful consideration, and in it has been detected a glaring violation of the said order, which had been intimated to you; inasmuch as in this book you have defended the said opinion, already, and in your presence, condemned; although, in the same book, you labour with many circumlocutions to induce the belief that it is left undecided and merely probable; which is equally a very grave error, since an opinion can in no way be probable which has been already declared and finally determined contrary to the Divine Scripture. There fore, by Our order, you have been cited to this Holy Office, where, on your examination upon oath, you have acknowledged the said book as written and printed by you. You also confessed that you began to write the said book ten or twelve years ago, after the order aforesaid had been given. Also, that you had demanded licence to publish it, without signifying to those who

granted you this permission that you had been commanded not to hold, defend, or teach, the said doctrine in any manner. You also confessed that the reader might think the arguments adduced on the false side to be so worded as more effectually to compel conviction than to be easily refutable, alleging, in excuse, that you had thus run into an error, foreign (as you say) to your intention, from writing in the form of a dialogue, and in consequence of the natural complacency which everyone feels with regard to his own subtleties, and in showing himself more skilful than the generality of mankind in contriving, even in favour of false propositions, ingenious and plausible arguments.

And, upon a convenient time being given you for making your defence, you produced a certificate in the handwriting of his Eminence the Lord Cardinal Bellarmine, procured, as you said, by yourself, that you might defend yourself against the calumnies of your enemies, who reported that you had abjured your opinions, and had been punished by the Holy Office; in which certificate it is declared that you had not abjured nor had been punished, but merely that the declaration made by his Holiness, and promulgated by the Holy Congregation of the Index, had been announced to you, which declares that the opinion of the motion of the earth and stability of the sun is contrary to the Holy Scriptures, and, therefore, cannot be held or defended. Wherefore, since no mention is there made of two articles of the order, to wit, the order "not to teach" and "in any manner," you argued that we ought to believe that, in the lapse of fourteen or sixteen years, they had escaped your memory, and that this was also the reason why you were silent as to the order when you sought permission to publish your book, and that this is said by

you, not to excuse your error, but that it may be attributed to vain-glorious ambition rather than to malice. But this very certificate, produced on your behalf, has greatly aggravated your offence, since it is therein declared that the said opinion is contrary to the Holy Scriptures, and yet you have dared to treat of it, and to argue that it is prabable. Nor is there any extenuation in the licence artfully and cunningly extorted by you, since you did not intimate the command imposed upon you. But whereas it appeared to Us that you had not disclosed the whole truth with regard to your intention, We thought it necessary to proceed to the rigorous examination of you, in which (without any prejudice to what you had confessed, and which is above detailed against you, with regard to your said intention) you answered like a good Catholic.

Therefore, having seen and maturely considered the merits of your cause, with your said confessions, and excuses, and everything else which ought to be seen and considered, We have come to the underwritten final sentence against you:

Invoking, therefore, the most holy name of our Lord Jesus Christ, and of His Most Glorious Virgin Mother, Mary, We pronounce this Our final sentence, which, sitting in council and judgment with the Reverend Masters of Sacred Theology and Doctors of both Laws, Our Assessors, We put forth in this writing in regard to the matters and controversies between the Magnificent Carlo Sincereo, Doctor of both Laws, Fiscal Proctor of the Holy Office, of the one part, and you, Galileo Galilei, defendant, tried and confessed as above, of the other part, We pronounce, judge, and declare, that you, the said Galileo, by reason of these things which have been

detailed in the course of this writing, and which, as above, you have confessed, have rendered yourself vehemently suspected by this Holy Office of heresy, that is of having believed and held the doctrine (which is false and contrary to the Holy and Divine Scriptures), that the sun is the centre of the world, and that it does not move from east to west, and that the earth does move, and is not the centre of the world; also, that an opinion can be held and supported and probable, after it has been declared and finally decreed contrary to the Holy Scripture, and, consequently, that you have incurred all the censures and penalties enjoined and promulgated in the sacred canons and other general and particular constitutions against delinquents of this description. From which it is Our pleasure that you be absolved, provided that with a sincere heart and unfeigned faith, in Our presence, you abjure, curse, and detest, the said errors and heresies, and every other error and heresy, contrary to the Catholic and Apostolic Church of Rome, in the form now shown to you.

But that your grievous and pernicious error and transgression may not go altogether unpunished, and that you may be made more cautious in future, and may be a warning to others to abstain from delinquencies of this sort, We decree that the book *Dailogues of Galileo Galilei* be prohibited by a public edict, and We condemn you to the formal prison of this Holy Office for a period determinable at Our pleasure; and by way of salutary penance, We order you during the next three years to recite, once a week, the seven penitential psalms, reserving to Ourselves the power of moderating, commuting, or taking off, the whole or part of the said punishment or penance. —22 nd, June 1633.

—

# హేతువాద సాహిత్యం

| | |
|---|---|
| విశ్వాన్వేషణ | రావిపూడి వెంకటాద్రి |
| జీవమంటే ఏమిటి? | ,, |
| శాస్త్రం – పురాణం | ,, |
| హేతుత్వం – మత తత్వం | ,, |
| హేతువాదం | ,, |
| నాస్తికులున్నారు జాగ్రత్త | ,, |
| ఇస్లాం – ఒక అంచనా | ,, |
| నాస్తికత్వం – నాస్తితత్వం | ,, |
| విశ్వతత్వం | ,, |
| **Life and Soul** | ,, |
| భావ విప్లవం – వర్గ చైతన్యం | ,, |
| రాడికల్ హ్యూమనిజం | ,, |
| మానవుడు – సమాజం – ప్రకృతి | ,, |
| హేతువాద మంటే | ఎం. వి. రామమూర్తి |
| జిల్లెళ్లమూడి అమ్మ | ,, |
| బైబిలు బండారం | ఎస్. వి. బ్రహ్మం |
| మెదడుకు మేత | ,, |
| శాస్త్ర పద్ధతి | ఎ. బి. షా |
| మానవ నాగరికత | ఎం. ఎన్. రాయ్ |
| భారత నారీ ఆదర్శం | ,, |
| ఆధునిక స్త్రీ | మల్లాది సుబ్బమ్మ |
| మారుతున్న సమాజం – మహిళలు | ,, |
| మహిళాభ్యుదయం | ,, |

ADVA103B134
BC
V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No.

శాస్త్రం - మతం వెల రు. 1-80

మతం శాస్త్రం మీద దండయాత్రను సాగిస్తూనే వుంది; ప్రత్యక్షంగా వీలుగానిచోట ప్రచ్ఛన్నంగా సాగిస్తున్నది. అనువైన చోట శాస్త్రాన్నీ, అనువుగానిచోట శాస్త్రజ్ఞాన చరిత్రనీ వక్రీకరించి ప్రచారం చేస్తూవుంది. ఈ పద్ధతి సాగితే తరతరాలుగా మనిషి సంపాదించుకున్న వైజ్ఞానిక వారసత్వాన్ని కాపాడుకోవడం సాధ్యం కాదు. అందుచేత వాస్తవిక దృక్పథంతో కుహనా చరిత్రకారుల కలాలకు సంకెళ్లు వేయాలి. ఆ లక్ష్యంతో వెలువడుతున్న వ్యాసమే **"శాస్త్రం - మతం"**

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA103B134 |
| పుస్తకం పేరు | శాస్త్రం మతం |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 53 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | [illegible] |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | Bhargavi |
| పేజీలు విడదీసినది | Lakshmi |
| స్కాన్ చేసినది | Ch.Nageswari |
| పరీక్ష చేసినది | SARANYA |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |